
16వ పేజీలో...

## తల్లిదండ్రులు గర్వపడేలా చదువుకోవాలి

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
శుక్రవారం 05, ఆగష్టు 2022
16 పేజీలు



# జనగామ.. జలమయం

2లో..

నీటమునిగిన రోడ్లు, వార్డులు

పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

చీటకోడూరు రిజర్వాయర్‌లోకి పోటెత్తిన వరదనీరు

గేట్లు ఎత్తివేత.. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు

జిల్లావ్యాప్తంగా పలు గ్రామాలకు రాకపోకలు బంద్



**జనగామ, ఆగస్టు4, ప్రభాతవార్త:** అధికారుల నిర్లక్ష్యం.. ప్రజాప్రతినిధుల పట్టింపులేని తనంతో జనగామ పట్టణం చిన్నపాటివర్షానికే జలమయమై పోతుంది. దీంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. జనగామ పట్టణంలో రాత్రి కురిసిన వర్షానికి పట్టణంలోని రంగప్పచెరువు మత్తడి పోస్తుంది. ఈ మత్తడి ఎక్కువైతే బాణాపురం వెళ్లే రహదారి మొత్తం మూసుకపోతుందని, ఈరహదారి గుండానే సిద్దెంకి తదితర గ్రామాలకు వెళ్లే రహదారి ఉండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



లీటర్ ధర రూ.7000లు

తల్లిపాలతో సమానమైన పోషకాలు

అనేక వ్యాధులు తగ్గుతున్నందున ఎగబడుతున్న జనం

2లో..

# గరిటెడైనా చాలు ఖరము పాలు

## గాడిద పాలల్లో ఔషధీయగుణాలు

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ :** "గంగిగోవుపాలు గరిటెడైనను చాలు...,కడివెడైననేమి ఖరము పాలు" అనే నానుడి మనం చిన్నప్పటినుంచీ వింటున్నాం. ఖరము అంటే గాడిదనే విషయం తెలిసిందే. ఆవుపాలు శ్రేష్ఠమని, గాడిదపాలు పనికిరానివనే పోలికతో మన పూర్వీకులు ఆ సూక్తిని వాడుకలోకి తెచ్చారు. కానీ రోజులు మారాయి. ఆవుపాలు అలానే శ్రేష్ఠమైన "తల్లిపాల" తో పాటు...,ఇప్పుడు "ఖరము పాలు" కూడా బంగారంతో సమానమైనాయి. పదేళ్ళ లోపు వయసున్న బాలల్లో వచ్చే అనేక వ్యాధుల నివారణకు అంటే ప్రధానంగా ఆస్తమాకి దీన్ని మందుగా వాడటం మనలో చాలామందికి తెలుసు. గ్రామాల్లో గాడిదలను కాసేవారు ఇంటికి వచ్చి పాలుపిండి మరీ ఇచ్చి వెళ్ళడం కూడా నాలుగుపదుల వయసు పైబడిన వారికి పరిచయమైనదే. ఆ తరవాతి కాలంలో పుట్టిన

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కె. శశాంక

ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్:
జిల్లా వ్యాప్తంగా బూస్టర్ డోస్ వ్యాక్సినేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోవిడ్ కేసులు పెరుగుతున్న 2వ పేజీలో...





2లో...

## ప్రతి డివిజన్‌కు 50 లక్షలు మంజూరు

-నగర మేయర్ గుండు సుధారాణి

-8 ఎజెండా అంశాలకు కౌన్సిల్‌లో 6 అంశాలు ఆమోదం

-కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# అంబులెన్స్‌కు డ్రైవర్‌లను నియమించాలి

*భూపాలపల్లి, ఆగస్టు04, ప్రభాతవార్త*

సింగరేణి ఏరియా ఆసుపత్రిలో అంబులెన్స్‌కు డ్రైవర్‌లను నియమించాలని ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం ఏరియా జీఎం కార్యాలయం ముందు నిరసన తెలిపిన అనంతరం ఎస్ఓటుజీఎం విజయప్రసాద్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జోగ బుచ్చయ్య మాట్లాడుతూ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో కార్మిక కుటుంబాల సౌకర్యార్థం ప్రతి షిప్టుకు ఒక డ్రైవర్ ఉండాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ఒకే ఒక డ్రైవర్ పనిచేయటం జరుగుతుందని అన్నారు. ఈ క్రమంలో ఒకే ఒక డ్రైవర్ ఎప్పుడు పిలిచినా ఆ



డ్రైవర్ రావల్సిన పరిస్థితి నెలకొందన్నారు. దీంతో ఆ డ్రైవర్ మానసికంగా శారీరకంగా ఇబ్బందులు పడుతున్నారని, షిప్టుకు ఒకరి చొప్పున డ్రైవర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నంది జనార్ధన్, పొనగంటి క్రిష్ణ, చిరుత లక్ష్మినారాయణ, ఎస్ భాస్కర్, రాంచందర్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

*మొగుళ్ళపల్లి,ఆగస్టు4,ప్రభాతవార్త*



తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, వీఆర్ఏలు గురువారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసారు. హామీలను అమలు చేయాలని కోరుతూ తహశీల్దార్ కార్యలయం ఎదుట వీఆర్ఏలు చేపట్టిన నిరవదిక సమ్మె గురువారం 11వ రోజుకు చేరుకుంది. పగలు,రాత్రి అని తేడా లేకుండా పనిచేస్తున్నామని,ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరవదిక సమ్మెచేస్తున్న ప్రభుత్వం స్పందించక పోవడం శోచనీయమన్నారు విఆర్ఏల జేఏసి అధ్యక్షుడు పరమేశ్వర్.ప్రధాన కార్యదర్శి ఒనపాకల రవి,కోశాదికారి బుర్ర చంద్రకాంత్,అనుష,తిరుపతి,మానస తదితరులు పాల్గొన్నారు.

# వర్షకాలం వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## సర్పంచ్ బలుగురి తిరుపతి రావు

*మొగుళ్ళపల్లి,జులై4,ప్రభాతవార్త*




ప్రతీ వ్యక్తి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని,వర్షాలంలో వచ్చే సిజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ బలుగురి తిరుపతి రావు అన్నారు. మండలంలోని రంగాపురం గ్రామంలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మెరుగైన వైద్యసేవలు అందించడానికి ప్రభుత్వం ప్రతి సబ్‌సెంటర్‌కు వైద్యులను నియమించడం జరిగిందన్నారు.నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉంటారని వారి వద్ద వైద్య పరీక్షలు నిర్వహించుకోవడం ద్వారా సరైన సూచనలు,సలహాలు పోందవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాదికారి డా.రమా,సూపర్ వైజర్ దయామని, ఏఎన్ఎం శబిదా,ఆశాకార్యకర్తలు బారతి,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న విఆర్ఏల దీక్షలు

*భూపాలపల్లి, ఆగస్టు04, ప్రభాతవార్త*

పేసే స్కేల్ అమలు చేయాలని కోరుతూ విఆర్ఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విఆర్ఏలు నిరవధిక సమ్మెకు దిగగా జయశంకర్‌భూపాలపల్లి జిల్లా కేంద్రంలో దీక్షలు గురువారం నాటికి 11వ రోజుకు చేరాయి. విఆర్ఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలోని తహసీల్దార్ కార్యాలయాల ముందు నిరవధిక సమ్మె చేపట్టారు. గురువారం వంటవార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి రెవిన్యూ సహాయకుల సంఘం అధ్యక్షుడు మల్యాల రాజు, ఉపాధ్యక్షుడు కలువల శ్రీను, ప్రధాన కార్యదర్శి పక్కల మొగిలి, సభ్యులు, పొనగంటి మోహన్‌బాబు, వరుణ్, రాజేష్, రూప, రజిత, స్వరూప, సాయిలు, కరుణ, సౌందర్య, గిరి, శ్రావణ్, మదు, రాజుకుమార్, కిరణ్ పాల్గొన్నారు.



# ఎస్సీ రిజర్వేషన్‌లను అమలు చేయాలి

## -14వ రోజుకు చేరిన దీక్షలు

*భూపాలపల్లి, ఆగస్టు04, ప్రభాతవార్త*




మోసపూరిత వాగ్దానాలతో గద్దె ఎక్కిన బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్‌పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ అంబాల చంద్రమౌళి డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరాహారదీక్షలు గురువారం నాటికి 14వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా అంబాల చంద్రమౌళి మాట్లాడుతూ మోడి ప్రభుత్వం తక్షణమే ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాల్వ రవీందర్, గాజుల భిక్షపతి, రేణుకుంట్ల కోమురయ్య, బొల్లి బాబు, కొయ్యాల సత్యం, దోర్నాల సారయ్య, శాస్త్రాల తిరుపతి, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# పుట్ట మధును సన్మానించిన ముక్తి తిరుపతి

*కాటారం, ఆగస్టు 4, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలో గురువారం టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధును టిఆర్ఎస్ యూత్ నాయకుడు ముక్తి తిరుపతి కాటారంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు టిఆర్ఎస్ నాయకులు నరివెద్ది శ్రీనివాస్, చీమల వంశీ, టిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్ తదితరులు ఉన్నారు.

# కరోనా నుంచి ఎమ్మెల్యే తొందరగా కోల్కోవాలి

## -ఆంజనేయదేవాలయంలో పూజలు చేసిన టీఆర్ఎస్ నాయకులు

*ఎల్కతుర్తి, ఆగస్టు 04, ప్రభాతవార్త*

మండలంలోని జగన్నాథపూర్ గ్రామంలో గురువారం సర్పంచ్ ఆరెపల్లి భాగ్యలక్ష్మి మల్లయ్య ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచ్‌లు ఎంపీటీసీలు వార్డు సభ్యులు టీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయ దేవాలయంలో స్థానిక ఎ మ్మెల్యే ఒడితెల సతీషనకుమార్ కరోనా నుంచి కోలుకోవాలని పూజలు చేశారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బుర్గుల రామారావు, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ల మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి వైస్ ఎంపీపీ తంగేడ నగేష్ ఎంపీటీసీ పోరాం కడారి రాజు ఎంపీటీసీ చెవుల కొమురయ్య సర్పంచ్ రాంప్రసాద్, జడ్పన్ పాల్గొన్నారు.

# బ్యాంకు సేవలో అంచలంచెలుగా ఎదిగిన సందీప్

## -అభినందించిన కౌన్సిలర్లు, సిబ్బంది

*రేగొండ, ఆగస్టు 4, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఈదులపూసా గ్రామానికి చెందిన శ్రీరిపాల సందీప్ అంచలంచెలుగా ఎదిగిన ఐడిఎఫ్సీ బ్యాంక్ రాష్ట్ర ప్రముఖ మేనేజర్‌గా ఉన్నత పదవులు సాధించాడు. దీంతో పలువురు సందీప్‌ను అభినందిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో పదోన్నతి సాధించినందుకు గాను కౌన్సిలర్లు మరియు సిబ్బంది అక్కల సంతోష్, గూదే రాజేష్, ముఖేష్ తదితరులు అభినందించారు. ఈసందర్భంగా సందీప్ మాట్లాడుతూ..బ్యాంకు సేవలు చేసినందుకు గుర్తించి పదోన్నతిని సాధించిన నాకు రాష్ట్ర బ్యాంకు ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

# మృతుల కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

*కాటారం, ఆగస్టు 4, ప్రభాతవార్త*



కాటారం మండలంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను గురువారం టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, ఎంపిటీసీ తోట జనార్ధన్‌తో కలిసి పరామర్శించారు. మండలంలోని మద్దులపల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు దోలి అర్జయ్య తండ్రి పోచయ్య ఇటీవల మరణించగా నివాళులు అర్పించారు. అదేవిధంగా పిట్టల మల్లేష్ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. గుమ్మళ్లపల్లి గ్రామంలో శనిగరం గౌరక్క ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈపరామర్శలో వారివెంట టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, యంపిటీసీ తోట జనార్ధన్‌తో పాటు, నాయకులు దబ్బేట రాజేష్, టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# టిఆర్ఎస్ యూత్ ఇంచార్జ్‌గా భూపెల్లి రాజు

*కాటారం, ఆగస్టు 4, ప్రభాతవార్త*




టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ యువజన విభాగం ఇంచార్జ్‌గా కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన భూపెల్లి రాజును గురువారం టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు నియమిస్తూ నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. టిఆర్ఎస్ పార్టీలో చురుకైన నాయకునిగా ఉంటూ, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షునిగా అనేక సేవలందించినందుకు గాను గుర్తించి టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ యూత్ ఇంచార్జ్‌గా భూపెల్లి రాజును నియమించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని యువతను బలోపేతం చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నమ్మకంతో ఇంతటి పదవి బాధ్యతలను కట్టబెట్టినందుకు గాను పుట్ట మధు దంపతులకు,జయశంకర్‌పల్లి జిల్లా జెడ్పీచైర్‌పర్సన్ జక్కుశ్రీహర్షిణి రాకేష్ నియోజకవర్గంలోని టిఆర్ఎస్ పార్టీ అన్ని మండలాల నాయకులకు, కార్యకర్తలకు, యూత్ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# పరకాల వార్త

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### -ఎంపిపి జినుగు అనిమిరెడ్డి

రాయపర్తి, ఆగస్టు 4, ప్రభాతవార్త

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరంలో స్వర్ణభారతి మండల సమాఖ్య 12వ వార్షిక మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనా న్నరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధిచెందినప్పుడే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలు అప్పులు తీసుకునే స్థాయి నుండి అప్పులు ఇచ్చే స్థాయికి ఎదిగారని అన్నారు. రాయపర్తి మండలం జిల్లాలోనే మోడల్ మండలంగా ముందుకు పోతుందని అన్నారు. స్వర్ణభారతి మండల సమాఖ్య 720000 లాభాల్లో ఉండడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, అడీషనల్ డీఆర్‌డీవో శ్రీనివాస్, డీపిఎం ఐబి దయాకర్, డీపీఎం భవాణి, ఏపిఎంలు అశోక్, రాంమూర్తి, మండల సమాఖ్య అధ్యక్షురాలు అమరావతి, సెక్రటరి మమత, సీసీలు యాదగిరి, అనిత, పావని, సిఏలు నవల తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎంపిపి

రాయపర్తి, ఆగస్టు 4, ప్రభాతవార్త



తెలంఆణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు గురువారం మండలంలోని కేశవపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెండోట రామచంద్రచారి ఇటీవల అనారోగ్య ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, టిఆర్ఎస్ మండలపార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు పరామర్శించారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ యూత్ అధ్యక్షుడు ముత్తడి సాగర్‌రెడ్డి, సర్పంచ్ చిలుముల ఎల్లయ్య, యాకయ్య, గ్రామపార్టీ అధ్యక్షుడు పుమయ్య, జలగం మల్లయ్య, సారంగం తదతరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంబేద్కర్‌కు వినతి

రాయపర్తి, ఆగస్టు 4, ప్రభాతవార్త

వీఆర్ఏలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తూ నిరసనతెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ జేఏసీ అధ్యక్షుడు రామ్మూర్తి, వీఆర్ఏల మండల అధ్యక్షుడు వెంకన్న, మహంకాళి, యాకయ్య, రాజ్‌కుమార్, గాదె అనిత, సోమిరెడ్డి, ఆనందం, రాజు, శ్రీను, మహేందర్, ఆరోగ్యం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




# పరకాలను క్లీన్ సిటీగా మార్చేస్తాం

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, ఆగస్టు 4, ప్రభాతవార్త



పరకాల పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో రూ.81.94లక్షలతో రహదారిని శుభ్రపరిచే వాహనాన్ని కొనుగోలు చేశామని పరకాల శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి తెలిపారు. గురువారం పరకాల మున్సిపల్ ఆధ్వర్యంలో నూతనంగా కొనుగోలు చేసిన రహదారి శుభ్రపరిచే వాహనాన్ని మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణతో కలిసి ఎమ్మెల్యే ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని పరిష్కారం దిశగా అడుగులు వేస్తుందని దానిలో భాగమే పరకాల మున్సిపాలిటికి రోడ్లను శుభ్రపరిచే యంత్రాలను తీసుకురావం అని అన్నార రాష్ట్ర సమగ్రాభివృద్దే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలో ప్రభుత్వ యంత్రాంగం ముందుకు సాగుతుందని అన్నారు. తెరాస ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో ఎనలేని అభివృద్ధి జరిగిందని 8 ఏండ్ల పరిపాలనలోనే రాష్ట్రాన్ని అర్ధ శతాబ్ధం ముందుకు తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటిఆర్‌కు దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని పరిశుభ్రతతో పాటు స్వచ్ఛతెలంగాణగా మార్చాలన్న దృడ సంకల్పంతో కాలని ముందుకు సాగుతుందని ప్రతి కాలని, వీదులలో యుద్ద ప్రతిపాదికన పారిశుద్ద్య కార్యక్రమాలను చేపడుతూ అధికారులు ముందుకు సాగుతుండటం శుభపరిణామమన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుసలో నిలబెట్టిన ముఖ్యమంత్రి కేసిఆర్ జాతీయ రాజకీయాల ద్వారా భారతదేశాన్ని సైతం ప్రపంచంలోనే నెంబర్‌వన్‌గా నిలబెట్టాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, కమీషనర్ టి.శేషాంజన్‌స్వామి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు,పట్టణ అద్యక్షులు మడికొండ శ్రీను, పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు మహిళా కమిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆశీస్సులతో పట్టణ అభివృద్ధి

పరకాల, ఆగస్టు 4, ప్రభాతవార్త



పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశిస్సులతో మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని 15112వ వార్డుకౌన్సిలర్ చందుపట్ల సాయి, తిరుపతిరెడ్డి, బండిరాణి, సదానందం గౌడ్, పేర్కొన్నారు. గురువారం పట్టణంలో రూ.50లక్షల వ్యయంతో వాణి బుక్ సెంటర్ నుంచి సివిల్ ఆసుపత్రి వరకునూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈసందర్బంగా మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.50లక్షలు మంజూరి చేయడం పట్ల ఎమ్మెల్యే ధర్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్‌చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డిలకు కౌన్సిలర్లు, నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే, చైర్మన్ సహకారంతో పరకాల మున్సిపాలిటిలోని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. మిషన్ భగీరథ, ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకుల నిర్మాణంతో పాటు మున్సిపాలిటి పరిధిలోని ఇంటింటికి మంచినీటి సరఫరా పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. మున్సిపాలిటి కమీషనర్ శేషు, కౌన్సిలర్ మడికొండ సంపత్, గొర్రె స్రవంతి రాజు, దామెర మొగిళి, నల్లెల్ల అనిల్‌కుమార్, శనిగరం రజినీ, నవీన్, ఏకు రాజు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి వినతిపత్రం

### -11వ రోజుకు చేరిన వీఆర్ఏల సమ్మె

పరకాల, ఆగస్టు 4, ప్రభాతవార్త

తమ డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరవదిక సమ్మెలో భాగంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. గురువారం నాటికి 11వ రోజుకు చేరిన వీఆర్ఏల సమ్మెలో భాగంగా ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన జీవోను వెంటనే అమలు చేయాల డిమాండ్ చేశారు. అర్హత ఉన్నవారికి పదోన్నతి కల్పించాలన్నారు. 55 సంవత్సరాలు పైబడిన వారి వారసులకు ఉద్యోగ అవకాశం ఇవ్వాలని పరకా మండల వీఆర్ఏ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. నిరసన చైర్మన్ సూరరాజు, కో చైర్మన్ పూట్ల స్వాతి, ప్రధాన కార్యదర్శి అల్లె చిన్నరాజు, కన్వీనర్‌వై. అశోక్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.




# ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

పరకాల, ఆగస్టు 4, ప్రభాతవార్త



పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని దళితబందు కో ఆర్డినేటర్ వాల్మికి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సోదా రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం పరకాల మున్సిపల్ కార్యాలయం ఎదుట ఎంఆర్‌పిఎస్ పట్టణ అధ్యక్షుడు బొచ్చు అనంత్‌మాదిగ ఆధ్వర్యంలో దీక్ష చేపట్టారు. ఈ దీక్షను రామకృష్ణ ప్రారంభించి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు తెస్తామని నేతలు చెప్పినట్లు గుర్తు చేశారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ ఉమ్మడిజిల్లా ఇంచార్జి మంద కుమార్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు 100 రోజుల్లో చట్టబద్దత కల్పిస్తామని హామిఇచ్చి నేటికి ఆ యొక్క హామీని అమలు చేయకుండా మాదిగలను మోసం చేస్తుందన్నారు. ఇకనైనా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును ఈ వర్షాకాలం పార్లమెంట్ సమావేశాలు ప్రవేశపెట్టి చట్టబద్దత కల్పించి మాదిగలకు ఇచ్చినటువంటి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి పార్టీ మొట్టమొటి సారిగా 1996 సంవత్సరంలో కాకినాడ తీర్మానంతో మాదిగలను నమ్మించిందని, ఆ తర్వాత జరిగిన ప్రతి ఎన్నికల మేనిఫెస్టోలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్దత కోసం అనుకూలంగా తీర్మానాలు చేయడంతో పాటు అనేక సభలలో కేంద్ర మంత్రులుగా భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులుగా అనేక సభలు సమావేశాలు ధర్నాలలో పాల్గొని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి చేస్తున్న న్యాయమైన సామాజికపరమైన డిమాండ్లకు మందకృష్ణమాదిగ అనేక సందర్భాలలో అండగా నిలబడి మద్దతు తెలిపారన్నారు. ఒక నాడు లోక్‌సభ ప్రతిపక్ష నాయకురాలిగా సుష్మాస్వరాజ్ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు పార్లమెంట్‌లో బిల్లు పెడితే మేము మద్దతు ఇస్తామని యూపీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టి ప్రయత్నం చేశారు. రాజ్‌నాథ్‌సింగ్ నితిన్ గడ్కారి యూపీఎ ప్రభుత్వానికి వర్గీకరణ అనులంగా లేఖలు రాయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండి సారంగపాణి, ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌ఎఫ్, ఎంఎస్‌పి నాయకులు రణదీర్, సాత్విక్, సుధాకర్, కట్టయ్య, రాము, కౌన్సిలర్లు, మడికొండ సంపత్, ఒంటేరు సారయ్య, రజిని నవీన్, రాజు, మార్క ఉమాదేవి, రఘుపతిగౌడ్, లావణ ్య, రమేష్, దేవయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో నయవంచన..!

### - వివాహిత ఆత్మహత్యాయత్నం

*శాయంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త:*

శాయంపేట మండలకేంద్రానికి చెందిన మద్ది అనూష(24) వివాహిత నెయిల్‌పాలీష్ సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. దీంతో గమనించిన స్థానికులు స్థానిక ఆర్ఎంపీ వైద్యులు ప్రభాకర్ దగ్గర ప్రాథమిక చికిత్స అనంతరం ఎంజీఎం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా, ఆత్మహత్యాయత్నానికి గల కారణాలను బాధితురాలు అనూష విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి...

హన్మకొండ జిల్లా శాయంపేట మండలకేంద్రానికి చెందిన కొమ్రరాజు సాయికిరణ్ గత నాలుగు సంవత్సరాల నుంచి ఆత్మకూరు గ్రామానికి చెందిన అనూష అనే యువతితో పరిచయం ఏర్పడిందని, నాలుగు సంవత్సరాలుగా వీళ్లప్రేమ వివాహం సాఫీగానే సాగిందని, ఇటీవల కాలంలో అమ్మయి అనూష



తనను పెళ్లిచేసుకోవాలని నిలదీయడంతో తన స్వగ్రామమైన శాయంపేటలో తన నివాసంలో జూలై 24న వివాహం జరిగిందని, ఆ మరుక్షణం నుంచి తనను సాయికిరణ్ అనేక రకాలు ఇబ్బందులకు గురిచేయడంతో విలేకరులకు తనగోడు వినిపించాలని నిర్ణయించుకోగా జూలై 31న సాయికిరణ్ తనకు మాయమాటలు చెప్పి నిన్ను విడిచి ఎటు పోను నీతోనే జీవితం కొనసాగిస్తానని, ఇక ఎప్పుడు పత్రికల వారికి



ఫోన్‌చేసి చెప్పకూడదని అనడంతో నమ్మి మోసపోయినట్లు బాధితురాలు తన ఆవేదన వ్యక్తం చేసింది. కాగా, సంఘటనపై ఎస్ఐ ఇమ్మడి వీరభద్రరావును విషయమై అడగగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లుగా సమాచారం లేదని, అమ్మాయి తరుపు బంధువులు పిర్యాదు చేయలేదని ఫిర్యాదుచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## 25న జరిగే యూనివర్శిటీ విద్యార్థుల రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయండి

*ఎడ్యుకేషన్ కేయూ, , ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ యూనివర్శిటిలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై యూనివర్శిటీ విద్యార్థిలోకం సంఘటితంగా ఉద్యమించాలని పీడీఎస్‌యు తెలంగాణ రాష్ట్ర యూనివర్శిటీల కోఆర్డినేషన్ కోకన్వీనర్ బి.నరసింహారావు పిలుపునిచ్చారు. గురువారం కేయూలోని న్యూ పీజీ హాస్టల్‌లో పీడీఎస్‌యు కేయూ కమిటీ సమావేశం బి.గోవర్ధన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమావేశానికి హాజరైన నరసింహారావు మాట్లాడుతూ దేశంల నరేంద్రమోడీ, రాష్ట్రంలో




కేసీఆర్ ప్రభుత్వాలు యూనివర్శిటీ విద్యా వ్యవస్థలో అనుసరిస్తున్న కార్పోరేట్ పెట్టుబడిదారి అనుకూల విధానాల ఫలితంగా విశ్వవిద్యాలయాలు ప్రభుత్వ నిరాధారణకు గురై పూర్తిగా నిర్వీర్యం అవుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్శిటీలలో వేలాది అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్న భర్తీ చేయడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పీడీఎస్‌యు ఆధ్వర్యంలో ఈనెల 25న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో యూనివర్శిటీ విద్యార్థుల రాష్ట్రాస్థాయి సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసదస్సును యూనివర్శిటీ విద్యార్థులుపెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఖుర్జత్ అలీ, కోటేశ్వర్‌గౌడ్, ప్రవీణ్, భరత్‌చంద్ర, సతీష్, శ్రీను, శశికుమార్ పాల్గొన్నారు.

## దుర్గంధంలో ఎమ్మెల్యే సొంత గడ్డ పెరికవాడ

*- డ్రైనేజీ,బురదలో పెరికవాడ - కలగా మారిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ*

*ఖిలావరంగల్, ఆగష్టు 04, ప్రభాతవార్త*

తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఇలాకాలోని పెరికవాడ వరద ముంపుతో పాటు మోకాలు లోతు డ్రైనేజీ మురుగునీటితో నిండి దుర్గంధం నెలకొందని, దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపి నేత గంటా రవికుమార్ అన్నారు. గురువారం ముంపుకుగురైన పెరికవాడలో పర్యటించి మాట్లాడుతూ ఈ ప్రాంత కార్పోరేటర్‌గా గెలిపించడమే కాక మేయర్‌గా, ఎమ్మెల్యేగా పంపిన ఈ గడ్డనే పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. తన జన్మదిన వేడుకలు, రాజకీయ కార్యక్రమాలను పక్కన పెట్టి రాజకీయ జన్మనిచ్చిన, తన సొంత ప్రాంతమైన ఈ ప్రాంతాన్ని యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేపట్టాలన్నారు. పెరికవాడలో మోకాలు లోతు డ్రైనేజీ బురదతో ఇల్లు, వాకిలి ఉన్నా కనీసం పట్టించుకోవడం లేదని విమర్శించారు. దీనికి ఎమ్మెల్యే తల్లి ఉన్న వాడలో బుదరే నిదర్శనం అన్నారు. కాంటూరు సర్వే లేకుండాలనే డ్రైనేజీ నాలా మల్లింపుతో పెరికవాడ ముంపునకు గురైందని అన్నారు. కాంటూరు సర్వే లేకుండా ,నిర్దిష్ట ప్రణాళిక లేక పనులు ఎలా చేపట్టారని ప్రశ్నించారు. అధికారులు మామూళ్ల మత్తులో చూసిచూడనట్లుగా వ్యవహరించారన్నారు. ఎంతో మందిని ఉన్నతులుగా తీర్చిదిద్దిన ప్రైమరీ స్కూల్ సైతం బురద మయంగా మారందని మండిపడ్డారు. పలు చోట్ల రోడ్లను విస్తరించి నాలాను కుదించడంతో ఈ దుస్థితి నెలకొందని ఆరోపించారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కలగానే మారిందని ఎద్దేవా చేశారు. మూడు రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన ఎమ్మెల్యే అధికారులు పునరుద్ధరణ పనులు చేపట్టి శివానగర్, పెరికవాడను యధా స్థితికి తీసుకురాకుంటే ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఇంటింటి సర్వే చేపట్టి ప్రజా సమస్యను అధికారుల దృష్టికి తెచ్చి ప్రజా ఉద్యమం మరింత ఉధృతం చేస్తామన్నారు. ఎమ్మెల్యేకు ఇకనైనా చిత్తశుద్ధి ఉంటే బురదలో కూరుకుపోయిన సుమారు 80 కుటుంబాలకు విముక్తి కల్పించింది అక్కడే జన్మదిన వేడుకలు జరుపుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షులు కొంక భాస్కర్, ఇనుముల అజయ్, పుప్పాల శ్రీనివాస్ పనికిచెర్ల శ్రీనివాస్ బీజేపి సీనియర్ నాయకులు అంకాల జనార్థన్, చిలువేరు రాజేందర్, మండల భూపాల్, కేశెట్టి భాస్కర్, తాళ్లపెల్లి రమేష్ గౌడ్, గోకే వెంకటేష్, హనుమంత శర్మ, అంకాల సత్యం, కుమారస్వామి, విజయ్ రఫీ, రాజు, రాజేష్, వెంకటేష్, రమేష్, బీజేపి కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సోషియాలజీ విభాగ పరిశోధకుడు కిన్నెరకు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 4, ప్రభాతవార్త:*



కేయూ సోషియాలజీ విభాగ పరిశోధకుడు కిన్నెర వెంకటేశ్వర్లుకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ కిన్నెర వెంకటేశ్వర్లు "సైకో సోషల్ అండ్ ఎకనామిక్ కండిషన్స్ ఆఫ్ లోకో పైలట్స్ ఇన్ సౌత్‌సెంట్రల్ రైల్వే: ఎ సోషియాలజికల్ స్టడీ" అనే అంశంపై విభాగ ఆచార్యులు ఆచార్య కె.ఐలయ్య పర్యవేక్షణలో పూర్తి చేశారు. డాక్టర్ కిన్నెర వెంకటేశ్వర్లు ప్రస్తుతం లోకోపైలట్ మెయిల్ ఎక్స్ప్రెస్‌గా సౌత్ సెంట్రల్ రైల్వే కాజీపేటలో పనిచేస్తున్నారు. పలువురు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు ఆయనను అభినందించారు.

## అంబేద్కర్‌కు వినతిపత్రం అందించి వీఆర్ఏలు

*ఎల్కతుర్తి, ఆగష్టు 04, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని



అందించి వీఆర్ఏలు నిరసన తెలిపారు. అధ్యక్షులు విష్ణు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వ పేస్కేల్ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదని , వీఆర్ఓలనువేరే డిపార్ట్‌మెంట్‌కు పంపడం వల్ల తమకు పనిభారం ఎక్కువయి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని పనికి తగ్గ జీతాలివ్వాలన్నారు. వీఆర్ఏలకు అలాగే వారసత్వ ఉద్యోగాలు కల్పించాలన్నారు. గత 11 రోజుల నుంచి సమ్మె చేస్తూ కనీసం నాయకులకు పట్టింపే లేదని నిరసన తెలుపుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు వినతి పత్రాన్ని అందించి నిరసణ తెలిపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు విష్ణు నర్సింహులు బొంకూరి రవీందర్ ఉపేందర్ కర్రె స్వాతి బొంత ఈశ్వరీ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.




## సైబర్ నేరాలను ప్రతి ఒక్కరు నియంత్రించాలి



*నెక్కొండ, ఆగస్టు 4, ప్రభాతవార్త*

సైబర్ నేరాల నియంత్రణలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని ఎస్ఐ సీమాపర్వీన్ అన్నారు. గురువారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నెక్కొండ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు తగు సూచనలు చేయడం జరిగింది. సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికి తెలియజేయకూడదని సూచించారు. మొబైల్ సంబంధిత ఓటీపీ నెంబర్లను ఎవరికి తెలుపకూడదని అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ నేరాలపై 1930 అనే నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చు. బాల్య వివాహాలను అరికట్టాలని బాల్యవివాహాలు చట్టం విరుద్ధమని వివరించారు. రోడ్డు భద్రత నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలన్నారు.విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## బడి పనులను సకాలంలో పూర్తి చేయాలి



*చెన్నారావుపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త*

మండలంలోని లింగాపురం, కోనాపురం, అమృతండా పాపయ్యపేట, చెన్నారావుపేట పాఠశాలల పనులను మండల ప్రత్యేకాధికారి బాలకృష్ణ, నోడల్ అధికారి ఉంద్రాతి సృజన్‌తేజాలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మన ఊరు మనబడి పాఠశాలలు మొత్తం 17 పాఠశాలలు సెలక్ట్ అవ్వగా అట్టి పాఠశాలలకు ఉపాధిహామి పథకం నుండి నిధులు 181.19 మంజూరి కావడం జరిగిందన్నారు. పాఠశాలలో కిచెన్ షెడ్, కంపోండ్ వాల్, టాయిలెట్స్‌లకు సంబందించిన నిధుల పనులను వెంటనే అట్టి పనులను సర్పంచ్‌లు, సకాలంలో పూర్తి చేసి పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని కోరారు. అలాగే పాఠశాలల్లోని పనులను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే పనులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాలల్లో ఎలక్ట్రానిక్ వైరింగ్, స్లాబ్ బర్క్ మైనర్ రిపేర్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. వాటికి సంబదించిన బిల్లులను సకాలంలో అందించడం జరుగుతుందన్నారు. ఈ కార క్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్, కుమారస్వామి, సర్పంచ్ లక్ష్మి, ఉపసర్పంచ్ వెంకన్న, ఎంపిటిసి రమాదేవి, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పెద్ది

*చెన్నారావుపేట, ఆగస్టు 4,ప్రభాతవార్త*

మండలంలోని లింగాపురం ఎంపిటిసి పసునూరు రమేష్ తండ్రి పసునూరి రామ్మల్లు మృతిచెందడంతో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి భౌతిక కాయానికి పూలమాల వేసినివాళ్లర్పించి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి, వైస్ ఎంపిపి, పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, క్లస్టర్ బాధ్యులు తదితరులు ఉన్నారు.

# వీఆర్ఏల న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలి





ఖానాపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త

వీఆర్ఏల న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు బైరబోయిన ఐలేష్‌యాదవ్ అన్నారు. గురువారం 11వ రోజు నిరవదిక సమ్మెలో భాగంగా డా.బిఆర్ అంబేదర్ చిత్రపటానికి వినతిపత్రం అందించిన నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మహేందర్, ఉపాధ ్యక్షులు సంగెపు యాదగిరి, ప్రధాన కార్యదర్శి కొండపర్తి రవికుమార్, కోశాధికారి గోక నర్స య్య, మాధవి, సంధ్య,సందీప్, రాగం సుదర్శన్, సందీప్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....**

అర్హులైన వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించి పేస్కేలుతో ఉద్యోగ భద్రత కల్పించాలని పలు డిమాండ్లను నెరవేర్చాలని మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన దీక్ష గురువారం నాటికి 11వ రోజుకు చేరుకుంది. విఆర్ఏ జెఏసి పిలు మేరకు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఎసి చైర్మన్‌సింగారపు రమేష్, కో చైర్మన్ ఇల్లుటూరి రవికుమార్, సెక్రటరి జనరల్ మహమ్మద్, ఖాసీం, మహ్మద్ సహా, తదితర వీఆర్ఏలుపాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**

వీఆర్ఏలు చేపట్టిన సమ్మె గురువారానికి 11వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో చేపట్టిన సమ్మె శిభిరంలో వీఆర్ఏలు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి వినతిపత్రం అందజేశారు. వీరికి సంఘీభావంగా తెలంగాణ గ్రామ పంచాయతి ఉద్యోగ సంఘాల జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.యాకుబ్‌పాషా, కార్యదర్శి పడాల రాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగారు తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగులు గర ్వ పడేలా ముఖ్యమంత్రి ఇచ్చిన హామిని వెంటనే అమలు చేసి వీఆర్ఏలకు పదోన్నతి కల్పించడంతో పాటు పిఆర్‌సిని అమలు చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార ్యక్రమంలో వీఆర్ఏలు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్ ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి




నర్సంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు. పట్టణ ఎస్ఎఫ్ఐ విస్తృతస్థాయి సమావేశం పట్టణ నాయకులు పైస గణేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3850 వేల కోట్ల దాక స్కాలర్‌షిప్స్ ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దీని వలన ప్రైవేటు కళాశాలలో చదువుకునే పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ రాకపోవడంత ప్రైవేటు యాజమాన్యాలు సర్టిఫికెట్ల దగ్గర డబ్బులు చెల్లిస్తేనే సర్టిఫికెట్స్ ఇస్తామని విద్యార్థులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో విద్యారంగాన్ని గాలికి వదిలేసిందన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్ ఫీజురియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టపెట్టి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. లేదంటే రాభోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పోరాటాల ద్వారా తగిన గుణపాఠం చెప్తారన్నారు. అనంతరం 15మందితో పట్టణ కమిటీ ఎన్నుకోవడం జరిగిందన్నారు.పట్టణ అధ్యక్ష కార్యదర్శిగా రామగిరి రాహుల్, పైసా గణేష్లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఎనుగుతుల నరేష్, బానుచందర్, మోహన్, సతీష్, కిరణ్, రాము, ప్రదీప్, సుస్మిత, దివ్యజ్యోతి పాల్గొన్నారు.

## విద్యార్థులు కరోనా జాగ్రత్తలు పాటించాలి



నర్సంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త

పట్టణంలోని ఎంయుపిఎస్, జడ్పిఎస్ స్కూలల్లో 4 విద్యార్థులకు కరోనా పాజిటివ్ రావడంతో 22వ డివిజన్ కౌన్సిలర్ వేముల సాంబయ్యగౌడ్, మున్సిపాలిటి సిబ్బందించే శానిటైజర్ స్ప్రే చేయించి బ్లీచింగ్ ఫౌడర్ చల్లించడం జరిగింది. మున్సిపాలిటి ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ మాట్లాడుతూ కరోనా ఎదురుబిస్తుందని నిన్నటి రోజు నలుగురు విద్యార్థులకు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయిందని విద్యార్థులు ప్రజలంతా కూడా అప్రమత్తంగా,జాగ్రత్తగా ఉండి కరోనా నిబంధనలు పాటించాలని తప్పనిసరిగా మాస్కులు ధరించాలని శానిటైజర్ వాడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో సానిటరి ఇన్‌స్పెక్టర్ బోడ మొగిళి, జవాన్ మాదాసి శ్రీనివాస్, సిబ్బంది సంకినేని మహేందర్, మాదాసి కొమురయ్యలు పాల్గొన్నారు.

**పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం హర్షనీయం**

నర్సంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త

సర్దార్ పాపన్న జయంతిని ప్రభుత్వం అన్ని లాంచనాలతో అధికారికంగా నిర్వహించడం హర్షణీయమని మోకుదెబ్బ గౌడ సంఘం నాయకులు మండ కార్తిక్‌గౌడ్ అన్నారు. గురువారం ఆయనమాట్లాడుతూ ఇందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు, చొరవ చూపిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్, గంగుల కమలాకర్, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరి బుర్ర వెంకటేశంలకు ఆయన కృతజ్ఞతలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. 18వ తేది నుండి యదావిధంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న క్రమంలో అదే తేదిన ఉత్సవాలు జరిపేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమల్లో గీతాకార్మికులు, కులస్తుల అధిక

## న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించాలి



నర్సంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త

దేశంలో రోజు రోజుకు న్యాయవాదులపై దాడులు హత్యలు, హత్యాయత్నాలు పెరిగిపోతున్నాయని ఇది ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరమని నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్‌యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. అందరికి న్యాయం జరగాలంటే న్యాయవాదులు ఎలాంటి ఒత్తిడి లేకుండా కేసులనునడిపించాలని అప్పుడే బాదితునికి సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. కేసులను వాదిస్తే ప్రత్యర్థి పార్టీ వీరు న్యాయవాదులపై కక్షలు పెంచుకొని ఈ విధంగా చేయడం న్యాయవ్యవస్థకు తీరని మచ్చ అని ఆయనావేదన వ్యక్తం చేశారు.న్యాయవాదుల రక్షణ కోసం చట్టాన్ని రూపొందించాల అదేవిధంగా న్యాయవాది మల్లారెడ్డిని హత్య చేసిన హంతకులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పుట్టపాక రవి, మోటూరి రవి, అంబటి రాజ్‌కుమార్, కొంగరి రాజు, జన్ను మల్లయ్య, పోనుగోటి అజయ్, బొడ్డుపెల్లి అజయ్, బి.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు వీఆర్ఏల వినతి పత్రం

**భీమదేవరపల్లి, ఆగష్టు 04, ప్రభాతవార్త**

మండల వీఆర్ఏలు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు వినతి పత్రం అందజేశారు. గురువారం వీఆర్ఏల అధ్యక్షులు పంది సారయ్య సర్కిల్ వద్ద నిరవధిక సమ్మె జరిపి వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చి వీఆర్ఏలను ఆదుకోవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జెట్టి రాజు సంధ్య రమాదేవి పద్మ కిరణ్ చంటి సతీష్ వెంకటేశ్వర్లు ప్రణయ్ నిజం పూలమ్మ పోచమ్మ తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.




## కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు



నల్లబెల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త

మండలంలోని అంగన్‌శాఇ కేంద్రాల ఆధ్వర్యంలో ప్రభుత్వ సూచన మేరకు తల్లిపాల వారోత్సవాలు నాలుగు రోజులుగా కొనసాగుతున్నాయి. ఇం దులో భాగంగా అంగన్‌వాడి టీచర్లు, సిబ్బంది, తల్లిపాల విశిష్టత ఆరోగ్యంపై గ్రామాలలో ప్రదర్శన నిర్వహించడంతో పాటు ప్రజలక అవగాహన కల్పిం చారు. పుట్టిన బిడ్డకు 0 రోజు నుండి ముర్రుపాల రూపంలో పట్టించినట్లయితే ఆ బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంతో రోగ నివారణ శక్తిని పెంచుకుంటారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, అంగన్‌వాడీలు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

## బోయ వాల్మీకి వారికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



నర్సంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త

బోయవాల్మీకులకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ఆ సంఘం మండల కమిటీ తహసీల్దార్ బూస రామ్మూర్తియాదవ్‌కి వినతి పత్రం అందించింది. బొంతల రవి, గుజ్జుల సాంబయ్య, భోగి రాజేష్‌లు మాట్లాడుతూ ఎంఆర్వోకి తమ న్యాయమై హక్కుల కోసం వినతిపత్రం అందించామని, ప్రధానంగా వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని, వాల్సీకి బోయ వారికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేసి వారి అభివృద్ధికి తోడ్పడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మెట్లు మల్లయ్య, మండల జనస్వామి, మెట్లు సమ్మెయ్య, గుజ్జుల శివ, గుజ్జుల మల్లి, మెట్టు శశిధర్, మండల యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లుపై నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం



నర్సంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణపై ఆమోద ముద్రపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుం దని దళితరత్న కళ్లెపెల్లి ప్రణయ్‌దీప్ మహాజన సోషలిస్టు నియోజకవర్గ ఇన్‌చార్జి అందె రవి దళిత బలహీన వర్గాలరిజర్వేషన్ పోరాట సమితి అధ ్యక్షులు అన్నారు. గురువారం 13వ రోజు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు గురువారం ఆర్‌అండ్ బి గెస్ట్ హౌజ్ ముందు చేపడుతున్న నిరాహార దీక్షలకు వెల్పుగొండ రాజు, అందె రవిలు మాట్లాడుతూ రాష్ట్రపతి ఎస్సీ వర్గీకరణ ఆమోద ముద్ర పట్టించుకొని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం మాజీరాష్ట్రపతికే జస్టిస్ ఉషా మేర కమిషనర్ నివేదికల ఆధారంగా రాష్ట్రపతి ఎస్సీ వర్గీకరణ ఆమోద వేయడం జరిగిందన్నారు 1996లో జస్టిస్ రామచంద్రన్ కమీషన్ 2004లో ఉషామేహార కమీషన్ దేశ వ్యాప్తంగా ఎస్సీలలోని 59 కులాల రిజర్వేషన్లపై ఉపయో గంపై పరిశీ లించి ఎస్సీవర్గీకరణ అవసరమని నివేదికలు అప్పటి కేంద్ర ప్రభు త్వంలో బిజెపి ప్రభుత్వం కేంద్రంలో ప్రభుత్వం ఏలుతుంది. రాష్ట్ర పతి ఆమోద ముద్ర అనుకూలంగా రామచంద్రన్ కమీషన్ ఆధారంగా కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్ల సునిల్, కొండ పల్లి లావణ్య, గుంపుల మాలతి, మిట్టపెల్లి రాధిక, మునిగె యాకుబ్, వేల్పుగొండ రా జు, మాదాసి బాబు, గుండేటి వీరేషం, రాజన్న, ఉప్పన్న మాతంగిబాబు, సాంబన్న, సుధాకర్ పాల్గొన్నారు.




## బిజెపి ప్రభుత్వాన్ని బొంద పెడతాం

### ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు నర్సయ్య మాదిగ

ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :

మాదిగ ఉపకులాలతో మహాజన రాజ్యమే లక్ష్యంగా బిజెపిని బొంద పెడతామని ఎమా మ్మర్పీఎస్ జాతీయ సీనియర్ నాయకులు నెమలి నర్సయ్య మాదిగ అన్నారు. కలెక్టరేట్ ముందు ఎమార్మీఎస్, ఎంఎస్‌పి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గత నెల 20 వ తేదీ నుంచి బిజెపి ప్రభుత్వంపై నిరసనలో భాగంగా ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షకు ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పుల్లూరి కరుణాకర్ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు మోకాళ్ల పై రిలే నిరాహార దీక్షలో ఉంటూ బిజెపి ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నెమలి నర్సయ్య మాదిగ మాట్లాడుతూ 100 రోజుల్లో వర్గీకరణ చేస్తానన్న బిజెపి పార్టీ 8 సంవత్సరాలు గడుపుతూ కాలయాపన చేయడం మాదిగలను, మాదిగ ఉప కులాలను మోసం చేయడం, కుట్రపూరిత ఆలోచనతో ఉందని ఆయన అన్నారు. ఈ మోకాళ్ల దీక్షలో ఎంఎస్‌పి నాయకులు జన్ను రవి మాదిగ, పారునందుల శ్రీను మాదిగ, మాదిగ ఉద్యోగుల సమాఖ్య నాయకులు హర్షం రాంబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ ములుగు డివిజన్ నాయకులు మాతంగి శ్యాం సుందర్, రత్న దామెదర్ బల్గూరి అశోక్, ఎమ్మార్పీస్ మండల కన్వీనర్ బల్గూరి అశోక్, మండల కన్వీనర్ కనకం దాస్, కోతి కార్తీక్, గుగ్గిల్ల రవీందర్ పాల్గొన్నారు.



## వీఆర్ఏల దీక్షకు మద్దతు తెలిపిన బిజెపి

### వీఆర్ఏలకు పే స్కేలు ఇవ్వాలి

### బిజేపి జిల్లా నాయకులు జాడి రామరాజు

ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :

వీఆర్ఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలని బిజెపి జిల్లా నాయకులు, కన్నాయిగూడెం మాజీ ఎంపీపీ, దళిత రత్న జాడి రామరాజు అన్నారు. మండల కేంద్రంలోని విఆర్ఏల 11వ రోజు దీక్షా శిభిరాన్ని ఆయన గురువారం సందరి ్శంచి తమ సంఘీభావాన్ని తెపారు. తెలంగాణ ధనిక రాష్ట్రం అని చెప్పి దరిద్రులుగా మార్చిన నీచాతి నీచమైన ప్రభుత్వం ఏదైనా ఉందంటే కేసిఆర్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఏదో ఒక సాకు చూపి 52,515 ఉద్యోగులను తొలగించడం జరుగుతుందని విమర్శించారు. సాక్షర భారత్ ఉద్యోగులు 21,200, ఫీల్డ్ అసిస్టెంట్స్ 7,650, మిషన్ భగీరథ 709, నర్సులు 1640, హార్టికల్చర్ 315, సోషల్ వెల్ఫేర్ విద్యాశాఖ, ఆర్టీసీఓల తొలగించిన ఉద్యోగులు 2640 ససె ్పన్షన్‌తో మానేసిన జూనియర్ పంచాయతీ అధికారులు రెన్యూవల్ చేయని విద్యావాలంటీర్లు 16400 అని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల ప్రధానకార్యదర్శి కుమ్మరి సత్యం, బుట్టాయి గూడెం బూత్ అధ్యక్షులు జనగాం దుర్గారావు, యువజన నాయకులు కుమ్మరి రాజేశ్, దుర్గం రాజు, జాడీ హరీష్ పాల్గొన్నారు.




## సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష

ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :

మల్లంపల్లి మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారం నాటికి 9 వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షా శిభిరానికి బేడ బుడగ జంగాల సంఘం, బుడుబుక్కల సంఘం కలిసి ఉమ్మడిగా మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సాధన సమితి మండల అధ్యక్షులు గోల్కొండ రాజు మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు ఇన్ని సంవత్సరాలుగా జెండా మోసిన మీరు ఓనర్ లైన కేసిఆర్, కేటిఆర్ గడపదొక్కలేని స్థితిలో ఉన్నప్పుడు దేనికోసం ఇన్ని సంవత్సరాలు జెండా మోశారని ఆయన అన్నా రు. బుడబుక్కల సంఘం అధ్యక్షులు ప్రభాకర్ మాటా్లడుతూ మల్లంపల్లి మండల ఉద్యమం ప్రారంభమైనప్పుడు కేవలం ఆరుగురు వ్యక్తులున్నారని, ప్రస్తుతం వేలాది మంది ఉద్యమంలో పాల్గొంటున్నారని తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు మల్లంపల్లి గ్రామాన్ని మండలంగా వెంటనే ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిల్ల మల్లయ్య, తూర్పాటి ఐలయ్య, శ్రీను, జంపయ్య కుమార్, చిల్ల రాజు, చిల్ల డేవిడ్, కిషోర్ శేఖర్, రమేష్, శ్రీను, భూపతి, వెంకన్న, భూపతి, ప్రశాంత్ పాల్గొన్నారు.



## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

మరిపెడ, ఆగష్టు 04, ప్రభాతవార్త:

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నందున పిహెచ్‌సీ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపి గుగులోతు అరుణ రాంబాబు అన్నారు. గురువారం మండలంలోని తండ ధర్మారం, పురుషోత్త మాయ గూడెం గ్రామాలలో ఉచిత వైద్య శిభిరాలను ఆమె చేతుల మీదుగా ప్రారంభి ంచారు. ఈ శిభిరంలో ఉన్న రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వర్షాకాల ంలో సీజనల్ వ్యాధులు ప్రజలకు దరిచేరకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు కరుణాకర్, కోటేశ్వరి, స్థానిక సర్పంచులు అభినవ్ రెడ్డి, లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, పాల్గొన్నారు.




## సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి

గార్ల, ఆగష్టు4 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీలతో పాటు సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల విఆర్ఏల సంఘం ఆద్వర్యంలో స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించి కోరారు. విఆర్ఏల జెఎసి పిలుపు మేరకు విఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు రెవిన్యూ గ్రామసేకులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మెదీక్ష గురువారం 11వ రోజుకు చేరుకుంది. మండల విఆర్ఏల సంఘం అద్యక్షులు ఎదుల వెంకన్న ఆద్వర్యంలో దీక్షశిభిరం నుండి నినాదాలు చేస్తు ప్రధాన పురవీధుల గుండా ర్యాలీగా బయలు దేరి పోలీస్‌స్టేషన్ సమీపంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రానికి పూలమాలలు వేసి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సమస్యలను పరిష్కరించేంత వరకు వెనక్కి తగ్గేదిలేదన్నారు. గత11 రోజులుగా విధులను బహిష్కరించి సమ్మెదీక్ష చేపట్టిన ప్రభుత్వానికి కనికరం లేకుండా పోయిందన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం పేస్కేల్ జీఓను విడుదల చేయాలని, అర్హులైన విఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. న్యామైన డిమాండ్లను పరిష్కరించని యెడలా దశలవారిగా ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని, ప్రభుత్వ ఉద్యోగా సంఘాలు, ప్రజాసంఘాలు, పార్టిలు పూర్తిగా సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం ఉపాద్యక్షులు భూక్య వెంగళరావు, ఏసుమల్ల శ్రీను, అనిల్, భూక్యశ్రీను, రాంబాబు, ముత్తయ్య, నరేందర్, వీరయ్య, చంటి, నాగేశ్వరావు, సత్యనారాయణ, నాగరాజు, రాము, రవి, కాంతమ్మ, వెంకటలక్ష్మి, వెంకన్న, మౌనిక, తదితరులున్నారు.




## పుట్టిన బిడ్డకు ముర్రు పాలు పట్టించాలి

### సూపర్‌వైజర్ కమరున్నీసా బేగమ్

ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :

పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రు పాలు తాగించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కమరున్నీసా బేగం అన్నారు. మండలంలోని మల్లంపల్లి గ్రామంలో తల్లి పాల వారోత్సవాలను పురస్కరించుకొని 1 వ తేదీ నుండి 7 వ తేదీ వరకు ప్రపంచ తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహి ంచాలని తెలిపారు. పుట్టిన బిడ్డకు మొదటి నుండి 6 నెలల వరకు తల్లిపాలు పట్టించాలని, ఆరు నెలలు నిండిన తరువాత అదనపు ఆహారం మొదలు పెటా్టలని, అలాగే 2 సంవత్సరాల వరకు తల్లి పాలు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు, ఆయాలు, ఎఎల్ఎంసి కమిటీ సభ్యులు, ఏఎన్ఎంలు, ఆశాలు, తల్లులు, గర్భిణీలు పాల్గొన్నారు.

## కారు బైకును ఢీకొని వ్యక్తి మృతి

మరిపెడ, ఆగష్టు 04, ప్రభాతవార్త:



అతివేగంగా కారు వచ్చి బైకును ఢీకొనడంతో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని అబ్బాయి పాలెంలో స్టేజీ సమీపంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా పెద్దగూడూరు మండలం సీతనాగారం గ్రామానికి చెందిన ఎలక్ట్రిషియన్ పాలకుర్తి రమేష్ (40) బంధువుల ఇంటికి మరిపెడకు వస్తున్న క్రమంలో మరిపెడ నుండి మహబూబాబాద్ వెళ్తున్న కారు ఎదురుగా వచ్చి అబ్బాయిపాలెం స్టేజీ సమీపంలో బైకును ఢీకొనడంతో రమేష్‌కు తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలో పడి ఉండగా స్థానికులు 108 వాహనంలో జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మృతి చెందారు. మృతునికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. విషయం తెలుసుకున్న పోలీసలు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గిరిజన శాఖలో ఏమి జరుగుతుంది?

### - అసలు బాధ్యులను వదిలేసి సంబంధం లేనివారిపై చర్యలు తీసుకున్న అధికారులు

మహబూబాబాద్, ఆగష్టు 04, ప్రభాతవార్త:

గత కొన్ని రోజుల క్రితం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఉన్నత ఆశ్రమ పాఠశాలలో కొంతమంది విద్యార్థులు కలుషిత ఆహారం, నీరు త్రాగటం వలన అస్వస్థతకు గురైన విషయం విదితమే. దీనిపై ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు వసతి గృహాన్ని సందర్శించి జరిగిన సంఘటనపై పూర్తి సమాచారం విద్యార్థుల ద్వారా సేకరించగా ప్రధానంగా వార్డెన్‌తో పాటు, ఏటిడివో కారణమని తేలింది. వెంటనే వార్డెన్‌పై చర్యలు తీసుకొన్నారు. ఇదిలా ఉండగా ఎలాంటి సంబంధం లేని ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకొని మరొకరి బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. దీనిపై జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారిని వివరణ కోరగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.

## వెదజల్లే పద్ధతిలో వరి సాంద్రత

కురవి, ఆగష్టు 04, ప్రభాతవార్త:

వరి పంటను వెదజల్లే పద్ధతిలో సాగు చేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుమతి సాధించవచ్చని వ్యవసాయ విస్తరణాధికారి పున్నమి అన్నారు. గురువారం మండలంలోని తిరుమలాపురం గ్రామంలో తానే స్వయంగా కళ్లెపు అశోక్ వ్యవసాయ పొలంలో వరి పంటకు వెదజల్లే విధానాన్ని రైతులకు వివరించారు. గ్రామంలో 80 ఎకరాలలో వరి సాగు చేయడం జరుగుతుందన్నారు. ఈ పద్ధతి ద్వారా నాటు వేయకుండా కూలీల ఖర్చు తగ్గి రైతుకు లాభదాయకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నరేష్, బి. యాదగిరి, కె. వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# టీకా బూస్టర్ డోస్‌ను పారదర్శకంగా అందజేయాలి

**నల్లబెల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త:** వేయకుండానే వేసినట్లు, పేరును ఆధార్ ఆధారంగా నమోదు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా పారదర్శంగా కరోనా నివారణ కోసం బూస్టర్ డోస్‌ను పారదర్శకంగా వేయాలని డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో ఐ.ప్రకాష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కారుణ్యజ్యోతి ఇంగ్లీషుమీడియం పాఠశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన టీకా శిబిరాన్ని ఆయన గురువారం సందర్శించారు. అనంతరం స్థానిక ప్రాథమిక వైద్యశాలను ఆకస్మికంగా సందర్శించడంతో పాటు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడంతో





పాటు ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. విధి నిర్వాహణలో నిర్లక్ష్యం వహిస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఇటీవలకొంత మందికి బూస్టర్ డోస్ వేసుకోకున్నా వేసినట్లుగా ఆధార్‌కార్డు ఆధారంతో మొబైల్ ఫోన్లకు మెసేజ్‌లు రావడంతో ఆ వ్యక్తులు బూస్టర్ డోస్ వేసుకునేందుకు వెళితే ఇంతకు ముందే మీరు బూస్టర్ డోస్ టీకా వేసుకున్నారని కొంత మంది సిబ్బంది పేర్కొనడంతో హవాక్కయిన వ్యక్తులు వైద్యాధికారి దృష్టికి తీసుకురావడంతో అలాంటివి ఇక నుండి జరగవని బూస్టర్ డోస్ టాకా వేయడంలో పారదర్శకంగా ఉండాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి వైద్యాధికారి శశికుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శిశువు ఆరోగ్యానికి పునాది తల్లిపాలు

### - అంగన్‌వాడీల్లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**కాటారం, ఆగష్టు 4, ప్రభాతవార్త:** శిశువుకు ఆరోగ్యానికి పునాది, తొలి పోషణ రక్షణ నిచ్చేవి తల్లిపాలు మాత్రమేనని అన్నారు. గురువారం కాటారం మండలంలోని ఒడిపిలవంచ గ్రామ పంచాయతీ పరిధిలోని అల్లీపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో సర్పంచ్ కోడి రవికుమార్ ఆధ్వర్యంలో అదేవిధంగా కొత్తపల్లి, సుందరాజ్‌పేట, అంకుషాపూర్ మరియు బయ్యారం గ్రామ పంచాయతీల పరిధిలలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అతకముందు ర్యాలీ నిర్వహించి ప్రజలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ..శిశువు ఎదిగేందుకు అన్ని పోషకాలు సమకూర్చేవి తల్లిపాలు మాత్రమేనని అన్నారు. శిశువుకు రుగ్మతలు రాకుండా కాపాడేవి తల్లి చనుబాలేనని, బిడ్డతో పాటు తల్లికి భవిష్యత్తులో ఎలాంటి జబ్బుల భారిన





పడకుండా చనుబాలు కాపాడుతాయని అన్నారు. ఈవిషయంపై సమాజంలోని బాలింతలకు విస్తృత ప్రచారం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తల్లిపాలలో సహజసిద్ధమైన యాంటీబాడీలు ఉండడం వల్ల బిడ్డకు రోగనిరోధక శక్తిని పెంచి భవిష్యత్తులో శిశువులకు ఎలాంటి బాక్టీరియా, వైరస్‌లు సోకకుండా కాపాడుతాయన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లికి ఆహర భద్రత గురించి తెలుపుతూ అనుమానాలను తొలగించేలా, వ్యవస్థలో మార్పులు తీసుకు వచ్చే విధంగా అంగన్‌వాడీ టీచర్లు కృషి చేస్తూ అవగాహన కల్పించారు. ఈకార్యక్రమాలల్లో అంగన్‌వాడీ టీచర్లు యం.శ్రీలత రెడ్డి, ఎన్.శ్యామల, షాహేదా బేగం, కుంభం శ్రీలత, గాదె సులోచన, అజ్మీర రేణుక, ఆయాలు సిహెచ్ మణిమాల, యం.కల్పన మరియు సర్పంచ్‌లు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణ దాతలవ్వాలి

### - ఈస్ట్ జోన్ డిసిపి వెంకటలక్ష్మి - వాగ్దేవి కళాశాలలో రక్తదాన శిబిరం

**మామునూర్,ఆగస్టు04,ప్రభాతవార్త :** రక్తదానం చేసి ప్రాణ దాతలవ్వాలని వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ డిసిపి కొల్లి వెంకటలక్ష్మి అన్నారు.గురువారం గ్రేటర్ వరంగల్ పరిధి ఖిలావరంగల్ మండలం బొల్లికుంట సమీపంలో గల వాగ్దేవి కళాశాలలో మామునూర్ పోలీస్ డివిజన్‌శాఖ ఆధ్వర్యంలో తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని డిసిపి వెంకటలక్ష్మి ప్రారంభించారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ తలసేమియా,సికిల్ సెల్ బాధితులకు రక్తదానం చేయడానికి పోలీస్ సిబ్బందితో పాటు యువత ముందుకు రావడం అభినందనీయమన్నారు.తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తం కొరత వల్ల ఎంతో మంది మృత్యువాత పడుతున్నారని మా వంతు కృషిగా కమిషనరేట్ పరిధిలో రెడ్ క్రాస్ వారి సహకారంతో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.వంద మందికిగాను 72మంది ముందుకు వచ్చి రక్తదానం చేసినట్లు తెలిపారు.రక్తదానం చేసిన దాతలకు పండ్లు,సర్టిఫికెట్లను డిసిపి వెంకటలక్ష్మి,ఏసిపి నరేష్‌కుమార్ చేతుల మీదుగా అందజేశారు.మామునూర్ డివిజన్ పోలీస్ సిబ్బంది యువతను రక్తదానం చేయుటకు ప్రోత్సహించడంతో పాటు మామునూర్ సీఐ క్రాంతికుమార్,పర్వతగిరి సీఐ శ్రీనివాస్,ఐనవోలు ఎస్సై గుగులోతు వెంకన్నలు రక్తదానం చేసినందుకుగాను డిసిపి వెంకటలక్ష్మి,ఏసిపి నరేష్‌కుమార్,రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు శ్రీనివాస్‌రావు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో మామునూర్ సీఐ క్రాంతికుమార్,పర్వతగిరి సీఐ శ్రీనివాస్, ఎస్సైలు రాకేష్‌రెడ్డి, గుగులోతు వెంకన్న, దేవేందర్, కృష్ణవేణి, కానిస్టేబుల్స్, వాగ్దేవి కళాశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# రామప్పను సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే



**వెంకటాపూర్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డితో పాటు ఉప్పల్ నియోజవర్గ నాయకులు గురువారం సందర్శించారు. ఆలయ పూజారి సాదర స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం రామప్ప దేవాలయం శిల్ప సంపదను, గుడి చరిత్రను గైడ్ ద్వారా తెలుసుకున్నారు.

# పోచమ్మ దేవస్థాన నిర్మాణానికి భూమి పూజ

### - హజరైన ఎమ్మెల్యే ఆరూరి రమేష్



**మామునూర్, ఆగష్టు 04, ప్రభాతవార్త:** గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ అల్లిపురం గ్రామ పోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తలపెట్టిన పోచమ్మతల్లి దేవాలయ నిర్మాణ భూమిపూజ పనుల నిర్వహణ కార్యక్రమానికి తెరాస పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్,ముఖ్య అతిథిగా హాజరై పోచమ్మ దేవాలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ చింతల యాదగిరి, కాజిపేట దర్గా పీఏసిఎస్ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి, డివిజన్ అద్యక్షుడు దోపతి జయపాల్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ కంకణాల సంపత్ రెడ్డి, తిమ్మాపురం మాజీ సర్పంచ్ పోశాల సదానందం, అల్లిపూర్ గ్రామ టీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పోతుగంటి రాజశేఖర్, డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు మాసాల వరకు తల్లిపాలే పట్టాలి



**గూడూరు, ఆగష్టు 4, ప్రభాతవార్త:** నవజాత శిశువులకు ఆరు మాసాల వరకు తల్లిపాలే పట్టాలని, తద్వారా పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారని, తల్లి పాలల్లో ఉన్న పోషకాలు వేటిలోనూ ఉండవని గూడూరు ఎస్సీకాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో తల్లిపాల ప్రాధాన్యత గురించి వివరించారు. గూడూరు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తల్లి పాల వారోత్సవాలలో భాగంగా పడమర గూడూరు కేంద్రంలో గురువారం గర్భిణీలు, బాలింతలకు అవగాహన కలిగించారు. పిల్లలకు పాలు పట్టేటప్పుడు తల్లులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రధానంగా పరిశుభ్రత పాటించాలని కోరారు. ప్రసవం తర్వాత మూడు రోజుల పాటు వచ్చే ముర్రు పాలను తప్పకుండా బిడ్డలకు పట్టించాలని, సంపూర్ణ పోషకాలతో కూడిన ముర్రుపాలు శిశువులకు ఎంతో మేలు చేస్తాయని వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రామక్క, ఎఎన్ఎం ప్రమీల, ఆశ వర్కర్ గీత పాల్గొన్నారు.

# రైతు వేదికల నిర్మాణాల వివరాలు ఇవ్వండి

**గూడూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో మండలంలో చేపట్టిన రైతు వేదికల వివరాలను సంవత్సరాల వారీగా అందజేయాలని ఆర్‌టిఐ ద్వారా స్థానిక మండల వ్యవసాయాధికారికి వినతిపత్రం అందజేయడం జరిగిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్ తెలిపారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గురువారం మండల వ్యవసాయాధికారి కార్యాలయాన్ని సందర్శించి ఆర్‌టిఐ కింద వినతిపత్రం అందించినట్లు తెలిపారు. రైతు సంక్షేమ కార్యక్రమాల కొరకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో చేపట్టిన కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన పనుల వివరాలు, రైతు వేదికల నిర్మాణాలకు వెచ్చించిన నిధుల వివరాలు సంవత్సరాల వారీగా అందజేయాలని కోరినట్లు సురేందర్ తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రాంబాబు, సుధాకర్, లక్ష్మణ్, మల్లేష్ ఉన్నారు.

# ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ ల్యాబ్ భవన నిర్మాణానిక శంకుస్థాపన

**హసన్‌పర్తి, ఆగష్టు 04, ప్రభాతవార్త:** గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లిలోని రైతు శిక్షణ కేంద్రం వద్ద 2 కోట్లతో నిర్మించన్ను ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ ల్యాబ్‌భవన నిర్మాణానికి తెరాస వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని రైతులకు అన్ని విధాలుగా అండగా సీఎం కేసీఆర్ నిలుస్తున్నారన్నారు. 2 కోట్లతో నిర్మించనున్న ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ ల్యాబ్ రైతులకు ఎంతగానో ఉపయోగపడనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ హరి సింగ్, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఎల్లవుల లలితా యాదవ్, పంచాయితీ రాజ్ ఈఈ శంకరయ్య, వ్యవసాయ శాఖ ఎడి ఉషాదయాళ్, స్థానిక కార్పోరేటర్ జన్ను షిభారాణి, అనిల్, పీఎసీఎస్ చైర్మన్ హరికృష్ణ, డివిజన్ అధ్యక్షులు నేరెళ్ల రాజు, మాజీ కార్పోరేటర్ వీర భిక్షపతి ప్రధాన కార్యదర్శి కుమార్, డివిజన్ యూత్ అధ్యక్షులు పాల్, గ్రామశాఖ అధ్యక్షులు రవీందర్ పాల్గొన్నారు.



# ఏంసీపీఐ జాతీయ కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి

**- వరంగల్ జిల్లా కార్యదర్శి గోనె కుమారస్వామి**




**ఖిలావరంగల్, ఆగష్టు 04, ప్రభాతవార్త:** అండర్ బ్రిడ్జిఓంకార్ భవన్‌లో వరంగల్ డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు కనకం సంధ్య అధ్యక్షతన సమావేశ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంసీపీఐయు వరంగల్ జిల్లా కార్యదర్శి గోనె కుమారస్వామి హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) కేంద్ర కమిటీ సమావేశాలు ఆగస్టు 6, 7,8 తేదీలలో స్టేషన్ రోడ్డులోని వైష్ణవి హాల్‌లో పోరాటాల పురిటిగడ్డ మన వరంగల్ నగరం నందు నిర్వహించడం జరుగుతుందని ఈ కేంద్ర కమిటీ సమావేశాలకు పదిహేను రాష్ట్రాల నుంచి 55 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పెట్టుబడి దారీ కార్పోరేటర్ సంపన్న వర్గాల అనుకూల విధానాలకు వ్యతిరేఖంగా మనిషిని మనిషి దోపిడీ చేసే ఈ దోపిడీకీ వ్యతిరేకంగా నూటికి తొంబై మూడు శాతం ఉన్న దేశ జనాభాలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణాలలోని పేద ప్రజలు సంఘటితమై దోపిడీ అసమానతలపై పోరాడాలి ఆ పోరాటాల ఫలాలు ప్రజలందరికీ రావాలంటే బహుజన రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాల్సిన కర్తవ్యంగా ఎంసీపీఐయు పార్టీ ఈ దేశంలో రాష్ట్రంలో పనిచేస్తున్నది కమ్యూనిస్టు పార్టీలు ఈ సందర్భంగా ఐక్యం కావాలని, సిద్దాంతాలు భిన్నాభిప్రాయాలను, ప్రజా ఉద్యమాల నిర్మాణం ద్వారా తొలగించుకోవాలని కృషి చేస్తున్నది. భూర్జ భూస్వాముల పాలకవర్గ పార్టీలన్నింటికీ వ్యతిరేకంగా మార్క్సిజం లెనినిజం పునాదిగా దేశంలో పూలే అంబేద్కర్ పెరియార్‌లో ఆలోచన విధానాన్ని సంఘటితం చేసుకోవడం ద్వారా ఉద్యమాలు ఎన్నికలలో కలిసి వచ్చే అన్ని వామపక్ష సామాజిక సంస్థలతో, పార్టీలతో ఎంసీపీఐయు ముందుకు సాగుతున్నది దీనిలో భాగంగానే తెలంగాణరాష్ట్రంలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బీఎల్ఎఫ్ తద్వారా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో నగర కార్యదర్శి గడ్డం నాగార్జున, డివిజన్ కార్యదర్శి మంద రవి జిల్లా కమిటీ సభ్యులు కుసుంభ బాపురావు, నర ప్రతాప్, డివిజన్ కమిటీ సభ్యులు గుగులోతు అరుణ్ నాయక్, కంకణాల మల్లికార్జున్ మంద బాబు, గోనెల రమ్‌చందర్, చెవ్వ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బీఎన్ఆర్‌కేఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని కార్మికులు ఘనంగా నిర్వహించాలి

**- జిల్లా అధ్యక్షుడు వేములకొండ సంపత్**



**మామునూర్, ఆగష్టు 04, ప్రభాతవార్త:** కాయ కష్టం చేసి కార్మికుడు కాలంతో పరుగులు తీసి బుక్కెడు బువ్వకోసం బతుకు బాగుకోసం బండరాళ్ల బరువులు మోసినవి కాని కుటుంబ భారం మోయలేని స్థితికి కార్మిక బతుకులు నెట్టివేయబడి, కుళ్లిన ఎముకలు, జవసచ్చిన శరీర గొంతులో నుంచి కన్నీటి గాధలే కథలుగా కన్నీరే కాలంతో నడుస్తున్నాయి తప్ప కార్మికుడు బతికింది లేదు, బుక్కెడు బువ్వ దొరికింది లేదు. దానికి తోడు పెట్టుబడీ దారీ వ్యవస్థ కార్మికున్ని నిలువునా దోచుకఉంటూ, శ్రమకు తగ్గ ప్రతిఫలం ఇవ్వకుండా కార్మిక కష్టంతో కాసులు సంపాదిస్తున్నది ఒక వైపు, అలాగే కార్మిక హక్కులను కాలరాస్తూ హక్కుల ద్వారా సంక్షేమ పథకాలు పొందకుండా కార్మిక వెనుకబాటు తనానికి కారణం అవుతూ ప్రభుత్వాలు పబ్బం కట్టుకుంటున్నాయే తప్ప కార్మిక బాగుకోసం చేసింది ఏమి అనే ఉద్దేశంతో ఆవేదనతో కార్మిక బ్రతుకులను బాగు చేయాలనే సంకల్పంతో కామల్ల అయిలయ్య ఆలోచనతో చిన్న సంఘంగా తలపెట్టి నేడు బీఎన్ఆర్‌కేఎస్‌గా రాష్ట్ర నలుమూలల వ్యాపించి కార్మిక బ్రతుకుల బాగుకోసం నిరంతర పోరు చేస్తూ, హక్కులను సాధించుకుంటూ ముందుకు సాగుతున్న బీఎన్ఆర్‌కేఎస్ ఆవిర్భావం దినోత్సవంను నేడు ఘనంగా జిల్లా కార్మికులందరూ జరుపుకోవాలని హన్మకొండ జిల్లా అధ్యక్షుడు వేములకొండ సంపత్ కార్మికులకు పిలుపునిచ్చారు. అలాగే కార్మికులకు కష్టకాలంలో నీడల వెన్నంటూ ఉంటూ ముందుకు సాగుతూ సంఘ బలోపేతానికి కృషి చేస్తూ, అహర్నిశలు కష్టపడుతూ బీఎన్ఆర్‌కేఎస్ సంఘాన్ని విస్తృత పర్చడానికి కార్మికులు ఐక్యతతో నడవాలని వేముల కొండ సంపత్ కోరారు. అనంతరం బీఎన్ఆర్‌కేఎస్ సంఘం స్థాపించి 19వ సంవత్సరాల సందర్భంగా జిల్లా, మండల, గ్రామాల్లో ప్రతి కార్మికుడు జెండా ఎగరవేసి సంఘ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలని కార్మికులందరికి సంపత్ తెలియజేశారు.

# ముంపు ప్రాంత ప్రజలను ఆదుకున్న టిఆర్ఎస్ నాయకులు

**పోచమ్మమైదాన్, ఆగష్టు 04, ప్రభాతవార్త:** గ్రేటర్ వరంగల్ జిల్లాలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు 28 డివిజన్‌లోని ఎన్టీఆర్ నగర్, బృందావన్‌కాలనీ, సంతోషిమాత కాలనీ ముంపు ప్రాంతాల్లో దాదాపు నాలుగు ఫీట్ల ఎత్తుకు వరద నీరు నిలిచి ఇళ్ళలోకి చేరడంతో ఇళ్లలోని నిత్యావసర వస్తువులు చెల్లాచెదురు అయిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే సమాచారంతో స్పందించిన టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గందె నవీన్ కల్పనా వెంటనే డివిజన్‌లో పర్యటించి ముంపు ప్రాంతాల్లో సహాయక సిబ్బందితో చర్యలు ముమ్మరం చేయడంతో పాటు స్వయంగా ఆయనే కొంత మంది స్థానికులను, వృద్ధులను వారికి అవసరమైన వస్తువులను తానే స్వయంగా మోస్తూ వారిని పునరావాస కేంద్రానికి తరళించడం జరిగింది. అంతేకాకుండా ముంపు ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రంలో తాగు నీరు, భోజనాలను ఏర్పాటు చేసి, వారికి నిత్యావసర వస్తువులను బట్టలను అందజేసి తన డివిజన్ ప్రజలు తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే కాకుండా మాటలతోనే



కాదుచేతలతోనూ నిరూపించుకుని తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా 28వ డివిజన్‌కార్పోరేటర్ గందె కల్పనా నవీన్‌లకు స్థానిక ప్రజలుకృతజ్ఞతలు తెలియజేశారు.

# వరంగల్ వార్త

## వీర నారాయణపూర్‌లో తల్లిపాల వారోత్సవాలు



**ఎల్కతుర్తి, ఆగష్టు 04, ప్రభాతవార్త:** మండలంలోని వీరనారాయణపూర్ గ్రామంలో అంగన్వాడీ టీచర్ వంగ మంజుల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించి పుట్టిన పాపకు పాలు తాగించడం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చని అలాగే ప్రతి రోజు సెంటర్‌కు వచ్చి పౌష్టికాహారం తీసుకొవాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సదిరం వసంత నాగేశ్వర్ ఉప సర్పంచ్ పుల్లూరి వెంకట్రావు గ్రామ కార్యదర్శి సందీప్ కుమార్ ఏఎన్ఎంలు ఆశాలు గర్భవతులు బాలింతలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ వేలేరులో ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు



**వేలేరు, ఆగష్టు 04, ప్రభాతవార్త:** జడ్పీహెచ్ఎస్ వేలేరులో ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు పొందవచ్చని ఓపెన్ స్కూల్ వేలేరు కో ఆర్డినేటర్ ఉపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఒక విద్యార్థికి ఓపెన్ స్కూల్ అడ్మిషన్ హెచ్ఎం నాగకుమారి సీఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్‌తో కూడి గురువారం ఇచ్చారు. ఈ సందర్భంగా గడ్డి శ్రీనివాస్ వివరాలు వెల్లడిస్తూ వివిధ కారణాలతో 10వ తరగతి పూర్తి చేయకుండా బడి మధ్యలో మానేసిన వారు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వివరాలకు 9441939243 ఫోన్‌లో సంప్రదించగలరని కోరారు.

## ఎమ్మెల్యే ఆరోగ్యం కోలుకోవాలని జడ్పీటీసీ ప్రత్యేక పూజలు

**భీమదేవరపల్లి, ఆగష్టు 04, ప్రభాతవార్త:** హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబు ఆరోగ్యంగా కోలుకోవాలని జడ్పీటీసీ వంగ రవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం కొత్తకొండ వీరభద్రస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ఆరోగ్యంగా త్వరగా కోలుకోవాలని జడ్పీటీసీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ జక్కుల అనిత రమేష్ సురేందర్ రెడ్డి కొత్తకొండ ఎంపీటీసీ యాటపోలు రాజమణి శ్రీనివాస్ సర్పంచ్ దూడల ప్రమీల సంపత్ కొత్తకొండ దేవస్థానం మాజీ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి కొత్తకొండ గ్రామశాఖ అద్యక్షులు సిద్దం మల్ల రమేష్ ఎల్తూరి ప్రభాకర్, గుడికందుల రాజు గుడికందుల పూర్ణచందర్ పాల్గొన్నారు.



# జనగామ వార్త

# నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఆర్థికసాయం అందించాలి

**-మాజీ ఎమ్మెల్యే కొమ్మూరిప్రతాప్‌రెడ్డి**

*జనగామ టౌన్, ఆగస్టు4, ప్రభాతవార్త:*



ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పినట్లుగా ప్రతీ రైతుకు లక్షరూపాయల రుణమాఫీ అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ నాయకులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన భారీవర్షాలు, వరదల ౹నవభావంతో దెబ్బతిన్న పంటలు అంచనా వేసి రైతులకు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని హైకోర్టు ఆదేశాలు జారీచేసినా రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందనలేదన్నారు. భారీవర్షాల ప్రభావంతో నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి తగిన పరిహారం అందించాలని డిమాండ్‌చేశారు. ప్రధాన ఆహారపంట సహా పత్తి, మొక్కజొన్న, జొన్న, కంది, పెసర కూరగాయల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, పొలాల మీదుగా నీరు వరదలా ప్రవహించిందన్నారు. వారి వివరాలు సేకరించి వెంటనే వారికి పంట భీమా అందించి వారిని ఆదుకోవాలన్నారు. ఇంతవరకు ఒక్క గ్రామంలోకూడా ఎమ్మెల్యే పర్యటించిరైతుల సమస్యలు పట్టించుకోలేదని ఆరోపించారు. రైతుపక్షపాతి అనిచెప్పుకునే కేసీఆర్ రైతులను మోసం చేస్తున్న విధానాన్ని రైతులు గ్రహిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెబుతారన్నారు. గతంలో వరిపంట వేసుకొమ్మని మరొకసారి వద్దని వారిని ఇబ్బందులకు గురిచేసింది ఈ ప్రభుత్వం అన్నారు. విత్తనాలు, యూరియాకు అధిక ధరలు పెంచి సరైన నాణ్యత లేని నకిలీ విత్తనాలు రైతులకు అందించడం వల్ల రైతులు నష్టపోతున్నారన్నారు. ఈ ప్రభుత్వం రైతులు పండించిన పత్తిపంటకు సరైన గిట్టుబాటు ధర కల్పించలేదు.

## చొక్కం రమ్యకు న్యాయం చేయాలి

**-అఖిలభారత ప్రగతిశీల మహిళాసంఘం రాష్ట్ర కన్వీనర్ రజిత**

*స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు4, ప్రభాతవార్త:*

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రానికి చెందిన చొక్కం రమేష్-లక్ష్మీ దంపతుల కుమార్తె చొక్కం రమ్యకు న్యాయం చేయాలని అఖిలభారత



ప్రగతిశీల మహిళాసంఘం రాష్ట్ర కన్వీనర్ అనంతోజు రజిత డిమాండ్‌చేశారు. తన భర్త నీల సందీప్ ఇంటిముందు గత కొద్దిరోజులుగా మౌనపోరాటం చేస్తున్న చొక్కం రమ్య పోరాటానికి గురువారం ఆమె మద్దతు తెలిపారు. రమ్య, సందీప్ దంపతులను విడదీసేందుకు సందీప్ తండ్రి నీల గట్టయ్య కుట్ర చేస్తున్నాడని, అధికారపార్టీ అండదండలతో రమ్యకు అన్యాయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పోలీసులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా రమ్యకు న్యాయం చేసేందుకు చొరవ చూపాలని కోరారు. రమ్యకున్యాయం జరిగే వరకు మహిళా సంఘం అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. యువతికి అన్యాయం చేస్తున్న అధికార పార్టీనుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్‌చేశారు. రమ్యవిషయంలో మాజీ మంత్రి కడియంశ్రీహరి, ఎమ్మెల్యే రాజయ్య స్పందించి రమ్యకు న్యాయం చేయాలని డిమాండ్‌చేశారు. అలాగే సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈసందర్భంగా పార్టీ రాష్ట్ర కారయదర్శి మామిండ్ల రమేష్‌రాజా, జనగామ జిల్లా కార్యదర్శి మాన్యపు భుజేందర్ రమ్యను కలిసి వివరాలు అడిగి తెలుసుకుని ఆమెకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామన్నారు.

## వెంకటరమణ చార్యుల స్మృతి జ్ఞాపకార్థం పేదలకు నిత్యావసరాల వితరణ

*జనగామ కల్చరల్, ఆగస్టు4, ప్రభాతవార్త:*

ఇటీవల కాలంలో స్వర్గస్తులైన ప్రముఖ జ్యోతిష్య సిద్ధాంతి, ఉభయ వేదాంత చార్యులు, జ్యోతిష్యరత్న, జ్యోతిష్య కేసరి, జ్యోతిష్యమిత్ర శేషభట్టర్ వెంకటరమణాచార్యులు వారి స్మృతి జ్ఞాపకార్థం వరి ప్రియ శిషు ్యలు డాక్టర్ మోహన్‌కృష్ణ భార్గవ జనగామలోని పలువురు నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిష్యశాస్త్రం, పౌరోహిత్యంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఒకవైపు భగవదారాధనలో లీనమౌతూనే మరొకవైపు సామాజిక కార్యకర్తగా ప్రజాసేవలో నిత్యం తరించి అనారోగ్యంతో మృతిచెందడంపట్ల ఆయన కుటుంబ సభ్యులు, శిష్యులు, బంధువులు, మిత్రులు శోకసంద్రంలో నిలిచిపోయారన్నారు. దానగుణం వెంకటరమణ ముఖ్య లక్షణమని, వారి ఆత్మశాంతికోసం నిరుపేదలకు భోజన సామాగ్రి అందించేందుకు ప్రయత్నిస్తు యధాశక్తిగా గుడిసెవాసులకు నిరుపేదలకు, పలువురికి నిత్యావసరాల పదార్థాలను వితరణ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కృష్ణకుమార్ భార్గవ, సనత్‌కుమార్ భార్గవ, మహేందర్, శాయితేజ, సంపత్ పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

*లింగాలఘణపురం,ఆగస్టు4, ప్రభాతవార్త:*

జనగామ నెల్లుట్ల రోడ్డులోగల భ్రమరాంబ కన్వెన్షన్ నందు రఘునాథపల్లి సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్ సోదరుడి కుమార్తె మనీష-అఖిల్ వివాహానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, పార్టీశ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**- హలోబీసీ ఛలో ఢిల్లీపోస్టర్ ఆవిష్కరణ..:**

భ్రమరాంబ ఫంక్షన్‌హాల్‌వద్ద బీసీసంక్షేమ సంఘం రాష్ట్రనాయకులు తీగల సిద్దుగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యేరాజయ్య ముఖ్యఅతిథిగా హాజరై హలో బీసీ ఛలో ఢిల్లీ వాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు తీగల సిద్దుగౌడ్ మాట్లాడుతూ ఈనెల 7,8,9వ తేదీలలో ఓబీసీ మహాసభ జరుగుతుందని, బీసీలకుదామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లు కలి ్పంచాలని, మనం ఎంతో మనకు అంతవాటా కోసం బీసీలు అందరుఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్లు తాళ్లపల్లి శివరాం, బొల్లంపల్లి నాగేందర్, జిల్లానాయకులు బోయిని రాజు, బండిరాకేష్, తీగల శ్రీనివాస్, గోసుల శ్రీను, మహేందర్, బుచ్చయ్య, శోభన్ పాల్గొన్నారు.



## మండల సర్వసభ్య సమావేశం

*కొడకండ్ల, ఆగస్టు4, ప్రభాతవార్త:*

మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం ఎంపీపీ ధరావత్ జ్యోతి రవీంద్రనాయక్ అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ అందెయాకన్న మాట్లాడుతూ మండల సభకు అందరు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సంబంధిత శాఖల అధికారులు వచ్చే మండలసభకు తప్పకుండా హాజరుకావాలని విధిగా ప్రజాప్రతినిధులు కూడా హాజరై గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించే దిశగా చేయాలని కోరారు. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతో మండలంలోని రామవరం, లక్ష్మక్కపల్లి, రామేశ్వరం, హఖ్యతండాలో పలు సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు విద్యుత్‌శాఖ ఏఈని సమావేశంలో అడిగారు. వారం రోజుల్లో పెండింగ్‌లో లైన్లను క్లియర్ చేస్తామన్నారు. ఎంపీడీవో సురేందర్ మాట్లాడుతూ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో సరైన మెనూ పాటించడంలేదని,విద్యార్థులకు మెనూపాటించి సమస్యలు రాకుండా చూడాలని విద్యాశాఖ నోడల్ అధికారికి సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో శుభ్రంగా ఉండాలని, లేనియెడల పై అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో సర్పంచ్‌లు డి.శ్రీలత సోమయ్య, జి.శ్రీలేకప్రవీణ్, రమాదేవి రాములునాయక్, ఎంపీటీసీలు కె.విజలక్ష్మీ అమరేందర్‌రెడ్డి, లక్ష్మీదేవి, చెంచు మణెమ్మ, రాజిరెడ్డి, రాంకోటి ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## సర్వాయిపాపన్న జయంతిని ప్రభుత్వం

**అధికారికంగా నిర్వహించడం ఆనందదాయకం**

*జనగామ టౌన్, ఆగస్టు4, ప్రభాతవార్త:*

సర్దార్‌సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంపట్ల జనగామ జిల్లాగౌడసంఘాలు, బీసీ సంఘాల ఆధ్వర్యంలో స్థానికజనగామ అంబేద్కర్ చౌరస్తా వద్దసీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, శ్రీనివాస్‌గౌడ్ చిత్రపటాలకు గురువారం పాలాభిషేకం చేశారు. అనంతరం గౌడ సంఘాల నాయకులు మాట్లాడుతూ బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, అదేవిధంగా పాపన్నగౌడ్ విగ్రహాలను అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయాల్సిందిగా పిలుపునిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో గౌడ ఐక్యసాధన సమితి యూత్ రాష్ట్ర అధ్యక్షులు తీగల సిద్దుగౌడ్, గోప జిల్లా అధ్యక్షులు మేకపోతుల అంజన్న, ఐక్యసాధన సమితి రాష్ట్ర నాయకులు బండి రాకేష్‌గౌడ్, బీసీ సంక్షేమ సంఘం కోకన్వీనర్ తాళ్లపల్లి శివరామ్‌గౌడ్, గౌడసంఘం రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.



## కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

*జనగామ టౌన్, ఆగస్టు4, ప్రభాతవార్త:*

జనగామ పట్టణంలోని చౌరస్తాలోపట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, జనగామ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొన్నె మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కన్నతల్లిలాంటి కాంగ్రెస్‌పార్టీలో పదవులు అనుభవించి కాంగ్రెస్‌పార్టీ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, జనగామ జిల్లా నాయకులు ఉడుత రవియాదవ్ మాట్లాడారు. కార్యక్రమంలో బడికె కృష్ణస్వామి, కట్టకృష్ణ, పట్టూరి శ్రీనివాస్, ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రె రాజశేఖర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి.మజీద్, బండారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# వైద్య సిబ్బంది సాహసోపేతం

**-వాగుదాటి వెళ్లి గర్భిణీలకు వైద్య పరీక్షలు**

**-గుత్తికోయ ప్రజలకు వైద్య శిబిరం ఏర్పాటు**

**-వైద్య సేవల పట్ల ప్రజల ప్రశంసలు**

*మహాముత్తారం, ఆగస్టు 4, (ప్రభాతవార్త)*



వాగు దాటి వెళ్లి గుత్తికోయ ప్రజలకు, గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ వైద్య సిబ్బంది డా.గోపినాథ్ ఆధ్వర్యంలో సాహసోపేతం చేసి వైద్య సువలను అందించారు. వివరాల్లోకి వెళితే..జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని పూర్తి అటవీ గ్రామమైన సింగారం గుత్తికోయ గూడెంలో మహాముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది డా.గోపినాథ్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇటీవలి కాలంలో భారీ వర్షాల కారణంగా రోడ్డు మార్గం లేక గుత్తికోయ ప్రజలు, అటవీ గ్రామాల ప్రజలకు సరైన వైద్యం అందక అనేక మంది రోగాల భారిన పడ్డారు. ఈనేపథ్యంలో వైద్యాధికారి డా.గోపినాథ్ వైద్య సిబ్బందితో కలిసి ఎలాగైనా వారికి వైద్యం అందించాలనే దృక్పథంతో ముందుకు సాగి వాగు దాటి వైద్య సేవలందించారు. 100మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. దీంతో మండల ప్రజలు, ఇతరులు వైద్యాధికారి డా.గోపినాథ్‌తో పాటు వైద్య సిబ్బంది ఇంతటి సేవలనందించడం పట్ల ప్రశంసలు కురిపిస్తున్నారు.






## వెద సాగుపై రైతులకు అవగాహన

*మల్హర్‌రావు, ఆగస్టు 4, (ప్రభాతవార్త)*



మండలంలోని రుద్రారం గ్రామంలో గురువారం వరి సాగు చేసే రైతులకు వరి సాగులో విత్తనాలు నేరుగా విత్తనాలు విత్తే పద్ధతిపై వ్యవసాయ విస్తరణ అధికారిని మనీష క్షేత్ర స్థాయిలో ప్రదర్శన నిర్వహించి వెద సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. వెద సాగులో ఒక ఎకరాకు ఏడు నుండి ఎనిమిది వేల వరకు నాటు కూలీలు, ఆను పెంపకం ఖర్చులు ఆదా చేసుకోవచ్చని తెలిపారు. రైతులు వెద సాగు పద్ధతులు అవలంభించి లాభాలు పొందాలని సూచించారు.

## వెద పద్ధతితో నాటు ఖర్చు తగ్గించుకోవచ్చు

**-మండల వ్యవసాయాధికారి కె.సతీష్**

*మహాముత్తారం, ఆగస్టు 4, (ప్రభాతవార్త)*



పియస్‌బితో ఎరువు ఖర్చు, వెద పద్ధతితో నాటు ఖర్చు తగ్గించు కోవచ్చని మండల వ్యవసాయ ధికారి కె.సతీష్ అన్నారు. గురు వారం మహాముత్తారం మండలంలోని కోనంపేట గ్రామంలో పాస్ఫరస్ సాలిబు లైజింగ్ బాక్టీరియా(పియస్‌బి) వాడకంపై మరియు వెద పద్ధతిలో వరా సాగుపై శిక్షణ మరియు క్షేత్ర ప్రదర్శనను నిర్వహించారు. పియస్‌బి వాడటం ద్వారా నేలలోని భాస్వరం మొక్కకు అందుబాటులోకి తేవడం వలన డిఏపి, 20:20, 28:28 వంటి ఎరువులపై పెట్టుబండి తగ్గించుకోవచ్చన్నారు. అదేవిధంగా వరిలో వెదజల్లే పద్ధతి ద్వారా విత్తనం, కూలీల ఖర్చు తగ్గించుకోవచ్చని తెలియజేశారు. రైతులు వ్యవసాయంలో పెట్టుబడులు తగ్గించే పద్ధతులు ఆచరించాలని కోరారు. వారితో పాటు ఏఈఓ పుష్పలత, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## విఆర్‌లకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

**-విఆర్ఏల జిల్లా ఛైర్మన్ బందెల జితేందర్**

**-అంబేద్కర్ విగ్రహానికి విఆర్ఏల వినతిపత్రం**

*కాటారం, ఆగస్టు 4, (ప్రభాతవార్త)*




విఆర్ఏలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతిభవన్, అసెంబ్లీ సాక్షిగా వెల్లడించిన హామీలను నిలబెట్టుకోవాలని విఆర్ఏల సంఘం జిల్లా ఛైర్మన్ బందెల జితేందర్ అన్నారు. గురువారం కాటారం మండలకేంద్రంలో విఆర్ఏల నిరవధిక సమ్మె శిబిరం నుండి డప్పులతో ర్యాలీగా బయలు దేరి మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో గల అంబేద్కర్ విగ్రహానికి విఆర్ఏల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈనిరసన కార్యక్రమంలో జిల్లా ఛైర్మన్ బందెల జితేందర్‌తో పాటు జిల్లా కో-కన్వీనర్లు బొడ్డు సతీష్, రాసమల్ల రమాదేవి, మండల ఛైర్మన్ పట్టి లక్ష్మయ్య, కో-ఛైర్మన్ బొతు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పప్పుల రాజేశ్వర్, కన్వీనర్ గజ్జెల సమ్మయ్య, విఆర్ఏలు సంపత్, మల్లయ్య, బాలరాజు, పోచయ్య, షబానా, లక్ష్మీ, శ్రీకల, రామలక్ష్మీ, శ్రీనివాస్, రాజేషం, పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రీరామ రక్ష

*మహాముత్తారం, ఆగస్టు 4, (ప్రభాతవార్త)*



తల్లిపాలే బిడ్డకు శ్రీరామ రక్ష అని సర్పంచ్ మండల లతారెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు సూచించారు. గురువారం తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని మహాముత్తారం మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి స్థానిక సర్పంచ్ మండల లతారెడ్డి హాజరై మాట్లాడారు. తల్లిపాల వలన బిడ్డ ఎదుగుదలతో పాటు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. కావున తల్లులు పిల్లలకు పాలను పట్టి ఆరోగ్యవంతంగా పెంచాలన్నారు. సర్పంచ్‌తో పాటు అంగన్‌వాడీ కార్యకర్త లింగమళ్ల శ్యామల, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ మహిళా ఇంచార్జ్‌గా గీత

*మహదేవపూర్, ఆగస్టు 4, (ప్రభాతవార్త)*



టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ మహిళా విభాగం ఇంచార్జ్‌గా మహదేవపూర్ మండలకేంద్రానికి చెందిన కేదారి గీతను నియమిస్తూ గురువారం టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. నమ్మకంతో ఇంతటి పదవి బాధ్యతలను కట్టబెట్టినందుకు గాను పుట్ట మధు దంపతులకు, జయశంకర్‌పల్లి జిల్లా జెడ్పీచైర్‌పర్సన్ జక్కుశ్రీహర్షిణీ రాకేష్ నియోజకవర్గంలోని టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులకు, అన్ని మండలాల నాయకులకు, కార్యకర్తలకు, మహిళా నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం

**-ప్రజాప్రతినిధుల గైర్హాజరు**

*మల్హర్‌రావు, ఆగస్టు 4, (ప్రభాతవార్త)*



మండలంలోని ఆయా గ్రామాల సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు చర్చించి వాటి పరిష్కారానికై చర్చించే సర్వసభ్య సమావేశం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు అనాసక్తత చూపడంతో గురువారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశ నిర్వాహణ సాదాసీదాగా కొనసాగింది. మండలంలోని 15గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఏడు ఎంపిటీసీ సభ్యులకు గాను ముగ్గురు సర్పంచ్‌లు, ముగ్గురు ఎంపిటీసీలు హాజరవ్వగా సమావేశం ప్రారంభంలోనే ఇద్దరు సర్పంచ్‌లు సమావేశం నుంచి బయటకు వెళ్లడం గమనార్హం. కాగా ఈసమావేశంలో ఆయా శాఖల అధికారులతో గత మూడు నెలల ప్రగతి నివేదికలు సభలో చదివి వినిపించారు. ఈసందర్భంగా ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు మాట్లాడుతూ..ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. మూడు నెలలకొకసారి జరిగే సమావేశాలకు ప్రజాప్రతినిధులు హాజరు కాకపోవటంపై విచారం వ్యక్తం చేశారు. ఈసమావేశంలో తహశీల్దార్ మొగిలి శ్రీనివాస్, ఎంపిడిఓ నరసింహామూర్తి, ఎంపిఓ విక్రమ్, ఏఓ మహేష్, వైద్యాధికారి దీపక్, ఇప్పలపల్లి సర్పంచ్ అక్కల రాజేశ్వరి, ఎంపిటీసీలు ప్రకాష్ రావు, మల్కా కవిత, భూక్య స్వప్న, ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వ్యాధుల భారిన పడకుండా చర్యలు

**-యంపిఓ ఆర్.ఉపేంద్రయ్య**

**-మీనాజీపేటలో పారిశుద్ధ్య పనులు**

*మహాముత్తారం, ఆగస్టు 4, (ప్రభాతవార్త)*



ప్రజలు వ్యాధుల భారిన పడకుండా గ్రామాల్లో ముందస్తుగా పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపడుతున్నట్లు మండల పంచాయతీ అధికారి ఆర్.ఉపేంద్రయ్య అన్నారు. గురువారం మండలంలోని మీనాజీపేట గ్రామంలో స్థానిక సర్పంచ్ ముత్యాల రాజు యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న పారిశుద్ధ్య పనులను యంపిఓ పరిశీలించి పలు సూచనలు చేశారు. గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్త గడ్డిని తొలగింపజేపించారు. రోడ్ల వెంట, మురుగు కాలువలను మరియు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. యంపిఓ, సర్పంచ్‌తో పాటు పంచాయతీ కార్యదర్శి వేణు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్రాభివృద్ధికి ఆకర్షితులై టిఆర్ఎస్‌లో చేరికలు

### -ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, ఆగస్టు 4, ప్రభాతవార్త



రాష్ట్రాభివృద్ధికి ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరికలు ఎక్కువగా వస్తున్నాయని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ పరిధిలో వివిధ పార్టీలకు చెందిన 30 మంది నాయకులు, కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అటు రైతులను దేశంలోని నిరుద్యోగులను మోసం చేస్తోందన్నారు. అన్ని ప్రభుత్వ సంస్థలను అమ్ముకుంటూ,మత కలహాలు,సృష్టిస్తూ దేశాన్ని అభివృద్ధికి దూరం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కేవలం కేసిఆర్ సారథ్యంలో సాధ్యమన్నారు. టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అటు రైతులను దేశంలోని నిరుద్యోగులను మోసం చేస్తోందన్నారు. అన్ని ప్రభుత్వ సంస్థలను అమ్ముకుంటూ, మత కలహాలు సృష్టిస్తూ దేశాన్ని అభివృద్ధికి దూరం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కేవలం కేసిఆర్ సారథ్యంలోని సాధ్యమన్నారు. టిఆర్ఎస్ పార్టీ అంటేనే తెలంగాణ ప్రజలకు ఒక ధైర్యమని, ప్రజల గుండెల్లో గులాబీ జెండానిండి ఉందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆకర్షితులైన కార్యకర్తలు తెరాస పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నారని చెప్పారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడలేని విధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల శ్రేయస్సుకు పాటుపడుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళా విజయవంతం

భద్రాచలం, ప్రభాతవార్త :



సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) భద్రాచలం ఆధ్వర్యంలో నిరుద్యోగ గిరిజన యువతకు స్థానిక గిరిజన భవనం నందు మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ద్వారా మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్‌మేళాలలో 22 కంపెనీలు పాల్గొని 10వ తరగతి నుండి బి.టెక్ వరకు చదువుకున్న యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ఈ ఉద్యోగ మేళాలో ముఖ్య అతిథిగా ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్ మాట్లాడుతూ .. నిరుద్యోగ గిరిజన యువత ఐటిడిఏ ద్వారా నిర్వహించే జాబ్‌మేళాలో పాల్గొని ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొంది ఆర్థికంగా స్థిరపడాలని నిరుద్యోగ యువతకు సూచించారు. జేడీఎం హరికృష్ణ మాట్లాడుతూ .. ప్రైవేటు రంగంలో గల వివిధ రకాల ఉద్యోగాలు మరియు కంపెనీల గురించి వివరించారు. ఈ ఉద్యోగ మేళాలలో 817 మంది హాజరుకాగా 390 మంది వివిధ కంపెనీలకు సెలక్ట్ అయ్యారు. ఈ ఉద్యోగ మేళాలలో జేడీఎం హరికృష్ణ, మ్యాజిక్ బస్ మేనేజర్ శేఖర్, వైటీసీ మేనేజర్లు నాగేందర్, మాధవ్, హరిత మరియు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వరద సహాయం అందించిన కేసిఆర్‌కు ధన్యవాదాలు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఇటీవల గోదావరి వరదల్లో నిరాశ్రయులైన పలు గ్రామాల కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించినట్లుగా రూ.10వేలు నగదు బాధిత కుటుంబాలకు జమ అయ్యాయని వరద బాధితులకు మాట ఇచ్చిన ప్రకారం బాధిత కుటుంబాలకు నగదు జమ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్, జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం లక్ష్మీనగరం గ్రామంలోని ఆ పార్టీ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు అన్నెం సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ .. ఇటీవల వచ్చిన వరదల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఏటూరునాగారం నుండి భద్రాచలం వరకు పర్యటించి వరద బాధితుల సహాయక శిబిరాల వద్దకు వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సహాయక చర్యలు గురించి తెలుసుకుని వరద బాధిత కుటుంబాలకు తక్షణ సహాయంగా రూ.10వేలు బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని మాట ఇచ్చారని, అందుకు అనుగుణంగా మాటను నిలబెట్టుకున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ డా.తెల్లం వెంకట్రావుకు కూడా మండల టిఆర్ఎస్ పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మీ, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఆ ఆ పార్టీ నాయకులు కణితి రాముడు, ఎం.డి.జానిపాషా, తునికి కామేష్, దామెర్ల శ్రీనివాసరావు, మడకం రామారావు, సోడి తిరుపతిరావు, సర్పంచ్‌లు సోడి జ్యోతి, తెల్లం రామకృష్ణ, సుమిత్ర, జుంజురి లక్ష్మీ, మోతుకూరి శ్రీకాంత్, గంగరాజు, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వోకు సన్మానం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం పీహెచ్‌సీలో వైద్యాధికారిగా పనిచేస్తూ భద్రాచలం డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో బాధ్యతలు చేపట్టిన డా.బాలాజీనాయక్‌ను దుమ్ముగూడెం టిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం సన్మానించారు. దుమ్ముగూడెం పీహెచ్‌సీలో టిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు, అధికార ప్రతినిధి ఎం.డి.జానిపాషా, సోషల్‌మీడియా కార్యదర్శి తోట రమేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు మద్దికూరి సంకీర్తి, యువజన యూత్ కమిటీ అధ్యక్షుడు లంక శివ, ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఏజెన్సీ ప్రాంతమైన దుమ్ముగూడెం మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండి కరోనా సమయంలో డా. బాలాజీనాయక్ ఎనలేని సేవలు చేశారని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రికను, గడియారాన్ని డాక్టర్‌కు అందించారు. ఈకార్య క్రమంలో మద్దుకూరి వేణు, కొప్పుల సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టవిరుద్ధం

### -హలో మాల చలో ఢిల్లీకి తరలిరండి

### -జిల్లా యూత్ అధ్యక్షుడు సుదమల్ల విష్ణువర్ధన్

పరకాల, ఆగస్టు 4, ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణ చట్ట విరుద్ధమని ఈ నెల 5 నుండి 12 వరకు జరిగే హలో మాల ఛలో ఢిల్లీ కార్యక్రమానికి తరలిరావాలని హన్మకొండ జిల్లా యూత్ అధ్యక్షుడు సుదమల్ల విష్ణువర్ధన్, పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక అమరధామంలో పట్టణ అధ్యక్షుడు బండారి గిరిప్రసాద్ అధ్యక్షతన మాలల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత మంది స్వార్థం కోసం వర్గీకరణకు వత్తాసు పలుకుతూ మాల, మాదిగల పట్ల విద్వేశాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ చెల్లదని గతంలో దేశ అత్యున్నత న్యాయస్థానంలో సుప్రీం కోర్టు స్పష్టంగా తీర్పు ఇచ్చినప్పటికి రాజకీయ పార్టీలు తమ ఓటు బ్యాంకు కోసం ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇస్తామని మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. ఎస్సీల జనాభ ప్రాతిపాదికన 15 నుంచి 20 శాతం రిజర్వేషన్ సాధనకు దళితులు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటిరాములు, పట్టణ నాయకులు సుదమల్ల ప్రశాంత్, శ్రీనివాస్, రజినికాంత్, రంజిత్,రమేష్, వడ్డెపెల్లి మోహన్, రఘు, శ్రీనివాస్, దారసతీష్, రజినికాంత్, జగదీష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## శిశువులకు ఎదుగుదలకు తల్లిపాలు శ్రేష్టం

### -ఎంపిపి తక్కళ్లపెల్లి స్వర్ణలత

పరకాల, ఆగస్టు 4, ప్రభాతవార్త



తల్లిపాలు బిడ్డకు ఆకలి తీర్చడంతో పాటు శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతగానో దోహదపడుతాయని పరకాల మండల పరిషత్ అధ్యక్షురాలు తక్కళ్లపెల్లి స్వర్ణలత అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిపి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు పాలివ్వడం ప్రతి ప్రాణికి ఉండే సహజ లక్షణమని, బిడ్డ పుట్టిన గంటలోపు తాగించే తల్లిపాలు ఆ బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపించి వ్యాధి నిరోధక టీకాలు ఉపయోగపడుతాయని వైద్యులు సూచిస్తున్నారని అన్నారు. తక్కువ బరువు, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న శిశువులకు తల్లిపాలతో వాటిని అధిగమించే శక్తి వస్తుందని ఇంతటి ప్రాధాన్యం ఉన్న తల్లిపాల ఆవశ్యకతను వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తుందని అన్నారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, మాట్లాడుతూ తల్లిపాలలో శిశువుకు అవసరమైన అన్ని రకాల పోషక పదార్థాలు లభించి రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. తల్లిపాల వారోత్సవాలను ప్రతి అంగన్‌వాడి కేంద్రం పరిధిలో నిర్వహించడంతో పాటు తల్లిపాల ఆవశ్యకతలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రదర్శనలు, సదస్సులు, నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది, ఏఎన్ఎం అనిత, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలి

### -డిస్ట్రిక్ వెల్ఫేర్ అధికారి వరలక్ష్మి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం సెక్టారు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో పలువురు తల్లులు, గర్భిణీలతో సమావేశమై మాట్లాడారు. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రిపాలు తాపించాలని, బిడ్డకు ఆరు నెలలు వచ్చే వరకు తల్లిపాలు త్రాగించడం వలన బిడ్డకు కావాల్సిన పోషక విలువలు లభిస్తాయని ఆమె తెలిపారు.

## ప్రభుత్వం గొల్లకురుమలను ఆదుకోవాలి

### - గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్

**మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 04, ప్రభాతవార్త:**
సబ్సిడీ గొర్రెలకు బదులు లబ్దిదారులకు నగదు బదిలీ చేయాలని



గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో అధికారులకు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్ల కురుమల సంక్షేమానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెలు సగం మందికే పంపిణీ చేశారని, మిగతావారికి ఎందుకు ఇవ్వడం లేదని గత నాలుగు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారన్నారు. మొదటి విడత గొర్రెల పంపిణీలో భారీగా అవినీతి అక్రమాలు జరిగాయని, వీటిపై విచారణ చేసి బాధ్యులైన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, శ్రీనివాస్, కట్టయ్య, వెంకటేశ్, దామోదర్, మురళి, సందీప్, సాయిమల్లు, ఎల్లయ్య, పాల్గొన్నారు.

## సిపిఐ మండల కమిటీ ఎన్నిక

**మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 04, ప్రభాతవార్త:**
ఇటీవల మండలంలోనే మల్యాల గ్రామ శివారు దామ్యాతండ గ్రామ పంచాయితీలో జరిగిన సిపిఐ మండల మహాసభలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. గురువారం సిపిఐ మండల కార్యదర్శిగా ముడుపుగల్ గ్రామానికి చెందిన తండ సందీప్ ఎన్నిక కాగా, సహాయ కార్యదర్శులుగా మల్యాల శివారు దామ్యా తండకు చెందిన బానోత్ లింగ్యానాయక్ పట్టణ కేంద్రానికి చెందిన నర్రా శ్రావణ్‌లు ఎన్నికయ్యారు. అనంతరం మండల కార్యదర్శి తండ సందీప్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో



బాధ్యత ఇచ్చిన సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## ఈ నెల 10న తొర్రూరులో బోనాల పండుగ

### - మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య

**తొర్రూరు, ఆగస్టు 04, ప్రభాతవార్త:**
ప్రతి సంవత్సరం వచ్చే శ్రావణమాసంలో ప్రజలు ముత్యాలమ్మ తల్లికి జరుపుకునే బోనాల పండుగను ఈ నెల 10న తొర్రూరు డివిజన్ కేంద్రంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య తెలిపారు. గురువారం ముత్యాలమ్మ తల్లి దేవాలయంను సందర్శించి అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పండుగకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముత్యాలమ్మ తల్లి దేవాలయం వద్ద ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రజలు కరోనా మహమ్మారి నుండి రక్షణ పొందాలంటే ప్రతి ఒక్కరు మాస్కులు, భౌతిక దూరం పాటిస్తూ పండుగ వేడుకల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ గుండె బాబు, సిఐ సత్యనారాయణ, ఎస్సై సతీష్, మున్సిపల్ ఏఈ రంజిత్, కౌన్సిలర్ శంకర్, కోఆప్షన్ మెంబరు జలీల్, నాయకులు గుండాల నర్సయ్య, ధరావత్ జయ్‌సింగ్, నాగరాజు, అనిల్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులపై సమాచారం ఇవ్వాలి

**మహబూబాబాద్, ఆగస్టు 04, ప్రభాతవార్త:**
రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు ఆర్‌టిఐ సమాచార హక్కు చట్టం ద్వారా మండలంలోని వివిధ గ్రామ పంచాయితీలకు వచ్చే నిధులపై సమాచారం ఇవ్వాలని బిజెపి మండలాధ్యక్షులు పసుపులేటి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నాయకులు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచంద్రరావు, పట్టణాధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, మల్లిక్ మోహన్, హుస్సేన్ నాయక్, పల్లె సందీప్, వెన్నమల్ల సందీప్, బాలునాయక్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## డివిజన్ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలి

**తొర్రూరు, ఆగస్టు 04, ప్రభాతవార్త:**
ప్రభుత్వం జిల్లాలుగా ఏర్పాటుచేసిన తర్వాత మహబూబాబాద్ జిల్లాలోని ఏకైక రెవెన్యూ డివిజన్ కేంద్రమైన వరంగల్, ఖమ్మం వెళ్లే ప్రధాన రహదారి, సూర్యాపేట, మహబూబాబాద్ వెళ్లే ప్రాంతాలకు ప్రధాన




కేంద్రమైన తొర్రూరు పట్టణంలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటుచేయాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ డివిజన్ కేంద్రంతో పాటు, చుట్టపక్కల గ్రామాలు, వివిధ మండలాల నుండి ప్రజలు నిత్యం పట్టణ కేంద్రానికి వస్తుంటారని, అంతే కాకుండా ప్రభుత్వ అధికారిక అనేక కార్యక్రమాలకు తొర్రూరు వేదికగా ఉన్నదని, ఇలాంటి ప్రాంతంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలంటే వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటుచేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారు శ్రీనివాస్, ధరావత్ దేవ, సంతోష్, జశ్వంత్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే శంకర్ నాయక్

**కేసముద్రం, ఆగస్టు 04, ప్రభాతవార్త:**
మండలంలోని పెద్దబోడి తండ గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు గుగులోతు వీరన్న మృతి చెందగా గురువారం అతని పార్థీవదేహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ నివాళుల అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. అతని వెంట టీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్, రావుల రవిచందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రావుల నవీన్ రెడ్డి, సర్పంచ్ హుస్సేన్ రవినాయక్, నరేష్, లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.



## అసెంబ్లీ సాక్షిగా సిఎం ఇచ్చిన హామీని అమలు చేయాలి

**చిన్నగూడూరు, ఆగస్టు 04, ప్రభాతవార్త:**
గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వీఆర్ఏల సమస్యలను పరిష్కరిస్తామని అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని అమలు చేయాలని వీఆర్ఏల జేఏసి సంఘం అధ్యక్షులు జంపాల సురేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్దమైన జీవో ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్బర్ పాషా, బుచ్చిరాములు, జెట్టి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## బతుకుతెరువు కోసం వస్తే ఇలాంటి కష్టాలేనా?

### - బాతుల కాపరులను వదలని ఖాకీలెవరు?
### - అడిగినంత ఇస్తే ఫర్వాలేదు, లేకుంటే కేసులే

**తొర్రూరు, ఆగస్టు 04, ప్రభాతవార్త:**
ఇతర రాష్ట్రాల నుండి ప్రతి సంవత్సరం కొంతమంది బాతులను తీసుకొని మేత కోసం మన ప్రాంతానికి వస్తూంటారు. ఇలాంటి



సమయంలో కొంతమంది వ్యక్తులు, వారిని ఏదోరకంగా ఇబ్బందులు పెట్టి వారి నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతుంటారు. ఇలాంటి సమయంలోనే ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ నుంచి బాతులను తీసుకొని మేత కోసం వచ్చిన కాపులదారులను డివిజన్ పరిధిలోని చిన్నగూడూరు ప్రాంతంలో కొంతమంది పోలీసులు భయభ్రాంతులకు గురిచేసి భారీ మొత్తంలో వసూలు చేశారని ఆరోపణలు ప్రజల్లో గుసగుసలాడుతున్నాయి. ప్రభుత్వం ప్రతి వ్యక్తితో స్నేహపూర్వకంగా ఉంటూ సమస్యకు పరిష్కారం చూపాలని చెబుతున్నప్పటికీ అందుకు భిన్నంగా పోలీసులు వ్యవహరిస్తున్న తీరు పట్ల మోసపోతున్న ప్రజలు బాహ్యటంగానే విమర్శిస్తున్నారు. అసలు బాతుల కాపులదారుల నుండి వసూళ్లకు పాల్పడ్డ పోలీసు అధికారులు ఎవరనే అంశంపై మండలంలో చర్చనీయాంశంగా మారింది. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు పరిశీలన చేసి వసూళ్లకు పాల్పడ్డ అధికారులెవరో తేలిపోతుందని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి

**మరిపెడ, ఆగస్టు 04, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి పకడ్బంధీగా అమలుచేస్తున్న 108, 1962, 102 వాహనాలు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి అత్యవసర సేవలు అందించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ మహబూబాద్ జిల్లా 108 ఎగ్జిక్యూటివ్ మేనేజర్ వద్ది హరీష్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలోని 108, 1962, 102 వాహనాలను తనిఖీ చేశారు. వారు అందిస్తున్న అత్యవసర వైద్య సేవలపై ఆరా తీసారు. అనంతరం వారు మాట్లాడుతూ వాహనాలలో ప్రధమ చికిత్సకు కావాల్సిన మందులు అందుబాటులో ఉండాలని, రోగుల బంధువులు ఫోన్ చేయగానే సకాలంలో స్పందించాలన్నారు. ఎప్పటికప్పుడు వాహనాలను కండీషన్‌లో ఉంచుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలను, పసి పిల్లలను ఇంటి నుండి హాస్పిటల్‌కు అతి జాగ్రత్తగా వాహనాలను నడిపి గమ్యం చేర్చాలన్నారు. అంబులెన్స్ సిబ్బంది ప్రజలతో సమయస్ఫూర్తితో వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ సిబ్బంది ప్రశాంత్, రమణ, మహేష్, రమేష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## ఉధృతంగా ప్రవహిస్తున్న లోలెవల్ బ్రిడ్జిని సందర్శించిన జడ్పీటీసీ

*లింగాలఘణపురం, ఆగస్టు4, ప్రభాతవార్త:*

కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు చీటకోడూరు రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయగా లింగాలఘణపురం మండలం పటేల్‌గూడెం గ్రామం వద్ద జనగామనుంచి పాలకుర్తికి వెళ్లే రహదారి పటేల్‌గూడెం క్రాస్‌రోడ్ లోలేవల్ బ్రిడ్జివద్ద భారీగా వరదనీరు చేరడంతో దారికి అడ్డంగా ట్రాక్టర్‌ను పెట్టి మూసివేశారు. అలాగే కురిసిన వర్షానికి పటేల్‌గూడెంలోని శ్మశాన వాటిక జలమయంతో నిండిపోయింది. కాగా, గురువారం ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లా ప్రాంతంలోని చెరువులు, వాగులు, రిజర్వాయర్లు నిండుకుండలా మారుతు న్నాయన్నారు. కుందారం నుంచి వచ్చేవారు ఈ దారి వెంట రావద్దని ఆయన కోరారు. కార్యక్రమంలో తెరాస నాయకులు సెవల్లి సంపత్, మండలపార్టీ అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్, బొల్లంపల్లి నాగేందర్, దిశ కమిటీ సభ్యురాలు భాగ్య, సర్పంచ్ దూసరి గణపతి, డైరెక్టర్ ఆంజనేయులు, కొత్తకొండ గంగాధర్, మారపక మనోహర్, గండి శ్రీకాంత పాల్గొన్నారు.



## కళ్లెం డబుల్‌బెడ్‌రూం బాధితులకు న్యాయం చేయాలి

*లింగాలఘణపురం, ఆగస్టు4, ప్రభాతవార్త:*

సీపీఎం జిల్లా నాయకత్వంలో గురువారం స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యను కలిసి పేదలు నిలువ నీడలేక భారీవర్షాలకు ఉన్నకాస్త



ఆధారం పోవడంతో తలదాచుకోవడానికి ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లలో నివాసం ఉంటున్న ఎస్సీ,ఎస్టీ,బీసీ ,మైనార్టీ పేదలకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లాకార్యదర్శి మోకు కనకారెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యేను కలిసారు. ఈసందర్భగా ఎమ్మెల్యే స్పందించి తగిన చర్యలు తీసుకుంటానని, అర్హులైన పేదలకు అన్యాయం జరగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఏదునూరి వెంకట్రాజం, బొట్లశేఖరలతోపాటు నాయకులు పాల్గొన్నారు.

## చోరికి పాల్పడిన దొంగలు

*పాలకుర్తి, ఆగస్టు4, ప్రభాతవార్త:*

మండలకేంద్రానికి చెందిన అనుముల ఎల్లారెడ్డి ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడి నగదు, బంగారం దొంగిలించిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలకేంద్రానికి చెందిన ఎల్లారెడ్డి ఇంట్లో ఎవరూలేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తాళాలు పగులగొట్టి లక్షరూపాయల నగదు, ఏడుతులాల బంగారం ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి సీఐ వి.చేరాలు, ఎస్ఐ శ్రీకాంత్ చేరుకుని పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

## ఉడుగుల రామక్కకు కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుంది

*దేవరుప్పుల, ఆగస్టు4, ప్రభాతవార్త:*

మండలంలోని రామచంద్రపురం గ్రామానికిచెందిన కాంగ్రెస్‌పార్టీ మాజీ వార్డుసభ్యురాలు ఉడుగుల రామక్క భర్త భిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని అందించి కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయం, 50కిలోల బియ్యం అందించినట్లు మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు పెద్దికృష్ణమూర్తిగౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మేడ ఎల్లయ్య, ఎంపీటీసీ దామెర రమ, అనిల్, గ్రామపార్టీ అధ్యక్షులు నర్సయ్య, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## టీఆర్ఎస్‌పార్టీకి రాజీనామా చేసిన పండుగ

*కొడకండ్ల, ఆగస్టు4, ప్రభాతవార్త:*

మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ పండుగ నారాయణ టీఆర్ఎస్‌పార్టీలో సముచితస్థానం లభించక మంత్రి పట్టించుకోక ఎంతో మంది పార్టీని నమ్ముకుని ఇన్నిరోజులు పనిచేసినా నిజాయితీగల టీఆర్ఎస్‌పార్టీ కార్యకర్తలను పక్కకు పెట్టిన ఎర్రమెల్లి దయాకర్‌రావు వద్ద పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు పార్టీలో అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. పండుగ నారాయణ టీఆర్ఎస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్, బీసీసెల్ వైస్ ప్రెసిడెంట్ మెంబర్, పాలకుర్తి మాజీ మార్కెట్ కమిటీ సభ్యులుగా పనిచేశానని అన్నారు.



## వర్షపునీటిలో క్రీడాప్రాంగణం..

*కొడకండ్ల, ఆగస్టు4, ప్రభాతవార్త:*

కొడకండ్ల మండలం రామవరం గ్రామంలో వర్షానికి క్రీడా ప్రాంగణంలోకి



వర్షపు నీరు చేరింది. అలాగే మండలకేంద్రంలోని బయ్యన్న బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లోకి ఎస్ఆర్ఎస్పీ నీరు భారీగా చేరడంతో మత్తడి పోస్తుంది.

## మల్యాలలో అర్ధరాత్రి దొంగల స్వైర విహారం

*మల్యాల, ప్రభాత వార్త:*

మల్యాల మండల కేంద్రంలో మళ్లీ దొంగల బెడద మొదలైంది. ఈ మధ్య చోటు చేసుకున్న సంఘటనలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అర్ధరాత్రి ఆగంతకులు స్వైర విహారం చేస్తూ, అందిన కాడికి దోచుకొని వెళ్తున్నారని ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. తాజాగా మల్యాల మార్కండేయ గుడి వెనకాల ఓ ఇంటిలో బైక్ చోరికిగురి కావడం, ఇదే వీధిలో కొందరి ఇళ్ళలో వేసి గేట్లు తెల్లారే సరికి తెరిచి ఉండడం ఆందోళనకు గురిచేస్తుంది. అంతేకాకుండా అర్ధరాత్రి మూడు గంటల సమయంలో ఓ కారు ఎస్‌సి కాలనీలో ప్రత్యక్షం కావడం, కారణం వదిలీ పెట్టిన సంఘటన కూడా చర్చ నియాంశమైంది. దానికి తోడు ముత్యంపేట గ్రామానికి చెందిన ఓ యువకుడి ఇటీవల కొత్తగా కొన్న షైన్ వెహికల్ కూడా అపహరణకు గురి కావడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. ఈ మేరకు తన స్నేహితుడి బైక్ తన ఇంట్లో ఉండగా ఉదయాన్నే చూసేసరికి మాయం అయిందని సతీష్ అనే వ్యక్తి గురువారం మల్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము మధ్యన గంజాయి మత్తులో అనేక మంది చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఇందులో భాగంగానే ఈ సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని స్థానికుల నుండి విమర్శలు కూడా వస్తున్నాయి. పోలీసులు పెట్రోలింగ్ కఠినంగా నిర్వహించి అసాంఘిక శక్తులపై నిఘా వేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# తొర్రూరు వార్త

## ద్వీచక్ర వాహానం అదుపుతప్పి తీవ్రగాయాలు

*నెల్లికుదురు, ఆగష్టు 4, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని పాతవెలుగు కార్యాలయం ముందు తొర్రూరు



రోడ్డుపై గురువారం ద్వీచక్ర వాహానం అదుపుతప్పి తీవ్రగాయాలైన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే....మహాబూబాబాద్‌కు చెందిన జంగాల శంకర్,శ్రీనివాస్‌లు మహా-బాద్ నుండి నెల్లికుదురు మీదుగా తొర్రూరుకు వెళ్తున్న రోడ్డు గుంతలను తప్పించబోయిన క్రమంలో బైక్ అదుపుతప్పి కిందపడటంతో ఇద్దరికి తీవ్రగాయ్యాయి. గాయాలైన ఇద్దరిని ప్రత్యక్ష సాక్షులు హుటాహుటినా మహా-బాద్ అస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

## కులం పేరుతో దూషించిన కేసులో ధర్యాప్తు : ఎస్సై జితేందర్

*నెల్లికుదురు, ఆగష్టు 4,ప్రభాతవార్త*

మండలంలోని నర్సింహులగూడెం చింతల్ తండాకు చెందిన నేతావత్ రవిని కులం పరుతో దూషించారని గత నెల 20న ఇచ్చిన ఫిర్యాదు మేరకు తొర్రూరు డిఎస్పీ రఘు గురువారం విచారణ చేపట్టినట్లు స్థానిక ఎస్సై పత్తిపాక జితేందర్ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. ..నేతావత్ రవికి నర్సింహులగూడెంనకు చెందిన నముల బిక్షం, రమేష్, నరేష్‌లకు మద్య భూమి గెట్టు తగాధ రావడంతో మాట్లాడుకుందామని నర్సింహులగూడెం గ్రామపంచాయతీ వద్దకు రమ్మని, తీర వచ్చాక అదే పంచాయతీలో తనను కులం పేరుతో దూషించారని ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ క్రమంలో డిఎస్పీ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విచారణ చేపట్టి కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

## విఆర్ఏల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

*పెద్దవంగర,ఆగష్టు 04, ప్రభాతవార్త*

విఆర్ఏల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని టీఎస్‌యుటీఎఫ్ మహాబూబాబాద్ జిల్లా కార్యదర్శి ఎర్ర వెంకన్న,మండల అధ్యక్షుడు గుర్రం శేఖర్‌లు అన్నారు. గురువారం మండల విఆర్ఏల దీక్షా శిబిరానికి ఆ సంఘ నాయకులు సందర్శించి వారికి సంఘీభావం ప్రకటించి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా విఆర్ఏలకు ఇచ్చి హామి వెంటనే అమలు చేయలన్నారు. అంతకు ముందు విఆర్ఏలు తహాశీల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ మండల కోశాధికారి కోట జనార్ధన్, కార్యదర్శులు రమేష్, మధుసుధన్ రెడ్డి, విఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

*గంగారం, ఆగష్టు 4, ప్రభాతవార్త*

ఏజెన్సీ అటవీ ప్రాంతంలోని భూములు, ఖనిజ సంపదను దోపిడి చేస్తున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించేందుకు ప్రజలను సంఘటితం చేయాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటి సభ్యుడు బూర్క వెంకటన్న పిలుపునిచ్చారు. గంగారం మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ఎన్డీ గ్రూప్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఈనెల 9న ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. ఇందులో భాగంగా గ్రామగ్రామాన సభలు, సమావేశాలు నిర్వహించి అటవీ భూములపై కొనసాగుతున్న దోపిడి గురించి వివరించాలని కోరారు. అనేక పోరాటాల నేపథ్యంలో ఆదివాసీ చట్టాలను, నియమాలను సాధించుకున్నామని, కాని పాలకులు మాత్రం వాటిని అమలు పరచేందుకు ఏనాడూ చిత్తశుద్ధితో కృషి చేయలేదని విమర్శించారు. నేడు హిందుత్వ మత శక్తులు, కార్పోరేట్ శక్తులు ఒకటై ఆదివాసీ హక్కుల చట్టాలను సవరణ చేసారన్నారు. ఆదివాసీ మహిళకు అత్యున్నత పదవిని కట్టబెట్టి ఆమెచేత వీటికి ఆమోదముద్ర వేయించబోతున్నారని ఆరోపించారు. ఇలాంటి ప్రమాదకర చర్యలకు వ్యతిరేకంగా ఆదివాసీ సమూహాలు ఐక్యంగా ఉద్యమించి హక్కులను సాధించుకోవాలన్నారు. పోడు భూములపై అటవీ అధికారుల దాడులు నిలిపివేసి ఆ భూములు సాగు చేసుకుంటున్న వారికి రైతుబంధు వర్తింపజేయాలని డిమాండ్ చేసారు. ఈనెల 9న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఆదివాసీ పోరాట సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మేడ రాకేష్, జోగ సమ్మయ్య, మేడ చరణ్, మోకాళ్ల సమ్మయ్య, ఈక మహేందర్, బూర్క ప్రదీప్‌కుమార్, జంపయ్య, సుధాకర్ పాల్గొన్నారు.



## 11వ రోజు కొనసాగుతున్న వీఆర్ఏల సమ్మె

*కేసముద్రం, ఆగష్టు 04, ప్రభాతవార్త:*

వీఆర్ఏల సమ్మెలో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దీక్షా శిభిరం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు వీఆర్ఏలు ర్యాలీ గురువారం చేపట్టారు. అనంతరం జిల్లా జేఏసి చైర్మన్ బెజ్జం భరత్ కుమార్, మాదారపు రమాదేవి అంబేద్కర్ విగ్రహానికి వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందచేసి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంతి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా పేస్కేలు, పదోన్నతులు, 5 సం॥ల నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. లేకుంటే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో బండారు రాము, ఆశాజ్యోతి, సమ్మయ్య, ఐలయ్య, ప్రశాంత్, శ్వేత, స్వప్న, శోభారాణి, రాధిక, కోమలత, చంద్రకళ, అనిల్, పాల్గొన్నారు.



## తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

*గార్ల, ఆగష్టు4 ప్రభాతవార్త:*

పుట్టిన బిడ్డకు మొదట తల్లినుండి వచ్చే ముర్రుపాలు అందించాలని, దీంతో బిడ్డకు వ్యాధినిరోధక శక్తి అందడమే కాక తదుపరి నిత్యం బిడ్డకు తల్లి పాలే సంపూర్ణ ఆరోగ్యాన్ని ఎదుగుదలను అందిస్తుందని జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, సూపర్‌వైజర్ శారధ అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గురువారం మండల కేంద్రంలో 8అంగన్‌వాడి సెంటర్ల కేంద్రాలలో గర్భిణీస్త్రీలకు సామూహిక సీమంతాల కార్యక్రమం చేపట్టారు ఈకార్యక్రమంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని వివిధ పండ్లు 16రకాల పోషకపదార్థాలను గర్భిణి స్త్రీలకు అందించారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పదార్థాలను గర్భిణీలు, బాలింతలకు తప్పక అందించాలని అన్నారు. పుట్టిన బిడ్డ బరువులను ప్రతినెల తూచి, ఎదుగుదలను పరీక్షించి తగు సూచనలు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు కృష్ణకుమారి, తాళ్ళూరి పద్మ, గందసిరి సుజాత, కనకతార, రోజారాణి, పద్మావతి, శ్రీలక్ష్మీ, ఉపేంద్ర, ఆయాలుగౌరి, జమున, అనసూర్య, ఏఎన్ఎంలు జయ, ఆశాలు, గర్భిణీలు, తల్లులు కోమలి, అనూష, కళావతి, స్వరూప, మేఘన, కీర్తి, ఆసిఫా, నాగజ్యోతి, కవిత, జరీనా, లలిత, అఖిల, స్వప్న, సుజాత, సరస్వతి, తదితరులున్నారు.



## అధిక సాంద్రత పద్ధతిలో అధిక దిగుబడి

*కురవి, ఆగష్టు 04, ప్రభాతవార్త:*

అధిక సాంద్రత పద్ధతిలో పత్తిని సాగుచేయడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని జిల్లా వ్యవసాయాధికారి ఛత్రునాయక్ అన్నారు. గురువారం మండలంలోని మొగలిచర్ల గ్రామంలో అధిక సాంద్రత పద్ధతిలో సాగుచేస్తున్న పత్తి పంటను క్షేత్ర పరిశీలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పత్తి పంటను ఆశించే చీడపీడల నివారణ కొరకు మోనోక్రొటోపాస్‌ను పిచికారి చేయాలన్నారు. అదేవిధంగా రైతులు వేసిన పంటలను ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలని, పిఎం కిసాన్, ఈ కేవైసీ రైతులు ఆన్‌లైన్‌లో నమోదుచేసుకొని ఏమైనా సమస్యలుంటే ఏఈవోలను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మంజూఖాన్, సారయ్య, ఏఈవోలు కళ్యాణ్, సుప్రియ, రైతులు రామచంద్రయ్య, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



## శాఖాహారంతో ఆరోగ్యమే మహాభాగ్యం

*గార్ల, ఆగష్టు4 ప్రభాతవార్త:*

మానసికంగా, ఉత్సాహవంతమైన ఆరోగ్యం శాశాహారంతోనే లభిస్తుందని నేడు మనిషికి కావాల్సింది ఆర్యోమే మహభాగ్యమని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ మూమెంట్ వ్యవస్థాపకులు బ్రహ్మర్షి పితామహ డాక్టర్ పత్రిజీ ద్యానమంధిరం ఆద్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ప్రధాన పురవీధుల గుండా ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. సంఘం మండల కన్వినర్ బేతి వెంకటేశ్వర్లు ర్యాలీలో పాల్గని మాట్లాడుతు శాఖాహారంలో ఎన్నో పోషకాలు ఉన్నాయని, మాంసాహారం కోసం జంతుబలి చేయడం మహాపాపమని, సత్యమేవ జయతే, అహింస దర్మోరక్షితరక్షిత సిద్దాంతాలు గుర్తుచేశారు. శాఖహారంతో పాటు ద్యానం మనిషిని ఆరోగ్యంగా, మెదడును చురుకుగా ఆరోగ్యంగా ఉంచుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో పిరమిడ్ స్పిరిచువల్ ద్యాన మందిరం ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వినర్ కాశినేని ఆనందప్రసాద్, సభ్యులు శైలజ రూప, యలమంచలి ప్రసాదరావు, కోటేశ్వరరావు, తదితరులున్నారు.







## విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేత

*గూడూరు, ఆగష్టు 4, ప్రభాతవార్త*

మండలంలోని తాళ్లపాటితండా మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాల హెచ్ఎం సోమ రవి మిత్రుడు కోడి మురళి ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణి చేసారు. ఈమేరకు పాఠశాల ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మురళి రూ.2వేల విలువ గల నోటుబుక్స్‌ను విద్యార్థులకు అందజేసారు. హెచ్ఎం రవి చొరవతో ఇప్పటి వరకు పాఠశాలకు పలువురు దాతలు తమ వంతు సహకారం అందిస్తున్నారు. ఇందులో భాగంగా రవి అభ్యర్థన మేరకు అతని మిత్రుడు మురళి నోట్‌బుక్స్ అందజేయగా పాఠశాల ఆధ్వర్యంలో అతనిని సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఉమ, యూత్ అధ్యక్షుడు కళ్యాణ్ పాల్గొన్నారు.



## సర్వాయి పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం అభినందనీయం

*కేసముద్రం, ఆగష్టు 04, ప్రభాతవార్త:*

సర్ధార్ సర్వాయి పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల గౌడ అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ మండలాధ్యక్షులు గూటకంటి మధు గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన నాయకులు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉతవాలను రాష్ట్రంలోని ప్రతి పల్లెపల్లెన జరపాలని ప్రభుత్వం బిసి సంక్షేమ శాఖ ద్వారా 10 లక్షల రూపాయలను మంజూరు చేస్తూ మెమో విడుదల చేయడం ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు కుర్ర శ్రీనివాస్ , బెల్లంకొండ శ్రీనివాస్, చిర్రా యాకాంతం, బోడం రవీందర్‌లకు జివోపిఏ తరపున కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, రవి, ఉన్నారు.



## మల్యాలలో అర్ధరాత్రి దొంగల స్వైర విహారం

*మల్యాల, ప్రభాత వార్త:*

మల్యాల మండల కేంద్రంలో మళ్లీ దొంగల బెడద మొదలైంది. ఈ మధ్య చోటు చేసుకున్న సంఘటనలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అర్ధరాత్రి ఆగంతకులు స్వైర విహారం చేస్తూ, అందిన కాడికి దోచుకొని వెళ్తున్నారని ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. తాజాగా మల్యాల మార్కండేయ గుడి వెనకాల ఓ ఇంటిలో బైక్ చోరికిగురి కావడం, ఇదే వీధిలో కొందరి ఇళ్ళలో వేసి గేట్లు తెల్లారే సరికి తెరిచి ఉండడం ఆందోళనకు గురిచేస్తుంది. అంతేకాకుండా అర్ధరాత్రి మూడు గంటల సమయంలో ఓ కారు ఎస్‌సి కాలనీలో ప్రత్యక్షం కావడం, కారణం వదిలీ పెట్టిన సంఘటన కూడా చర్చ నియాంశమైంది. దానికి తోడు ముత్యంపేట గ్రామానికి చెందిన ఓ యువకుడి ఇటీవల కొత్తగా కొన్న ఫైన్ వెహికల్ కూడా అపహరణకు గురి కావడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. ఈ మేరకు తన స్నేహితుడి బైక్ తన ఇంట్లో ఉండగా ఉదయాన్నే చూసేసరికి మాయం అయిందని సతీష్ అనే వ్యక్తి గురువారం మల్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# తల్లిదండ్రులు గర్వపడేలా చదువుకోవాలి

**- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**



**పాలకుర్తి, ఆగస్టు4, ప్రభాతవార్త:** ఆడపిల్లలు చదువుకుంటే ఉన్నత స్థానాలకు చేరుకుంటేనే మొత _ం సమాజంలో వికాసం సాధ్యం అవుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల,కళాశాల విద్యార్థినులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ మహిళ విద్యతోనే వికాసం జరుగుతుందని అన్నారు. మహిళలు అన్నిరంగాలలో ముందున్నారని, పిల్లలు బాగా చదువుకోవాలని ఉదో ్బధించారు. విద్యారంగ అభివృద్ధికి పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించేందుకు సీఎం కేఈసార్ అధిక నిధులు కేటాయించారన్నారు. సమాజంలో సమంగా సగంగా ఉన్న మహిళలతో కుటుంబం నుంచి రాష్ట్రం, దేశం వరకు అభివృద్ధి చెందుతుందన్నారు. పిల్లల చదువులపట్ల తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారని, వారి ఆశలు, ఆశయాలకు తగినట్లుగా పిల్లలు చదువుకోవాలన్నారు. కార్యక్రమంఓల ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ..:**

మండలానికి చెందిన పలువురికి డీసీసీబీ ద్వారా వివిధ పరిశ్రమలకోసం రుణాలను మంజూరుచసిన నిధుల చెక్కులను మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణాలు మంజూరు లబ్ధిదారులందరూ వాళ్ల కోరుకున్న వ్యాపారాల్లో బాగా రాణించాలన్నారు. ఇంకా కావాలంటే చిన్నతరహా పరిశ్రమలు స్థాపించాలనుకునే వాళ్లకు నిధులు అందేవిధంగా చూస్తామన్నారు. గతంలో డీసీసీబీ అవినీతిమయంగా ఉండేదని, ఇప్పుడు అనేక మందికి నిజాయితీగా రుణాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో రుణ లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## భారీవర్షాలకు కూలిన రోడ్ డ్యాం..

**రఘునాథపల్లి, ఆగస్టు4, ప్రభాతవార్త:** మండలంలోని మేకలగట్టు గ్రామంలో ఇటీవల కురిసిన భారీవర్షాల కారణంగా రఘునాథపల్లి మండలం నుంచి నర్మెట మండలానికి వెళ్లాల్సిన ప్రధాన రహదారి మేకలగట్టు సమీపంలో రోడ్ డ్యాం వరద ప్రభావంతో కూలిపోయినా అధికారులు పట్టించుకోవడం లేదని, దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడి విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు, ప్రమాదాలకు గురవుతున్నారని ప్రజలు వాపోయారు. ఇప్పటికైనా వెంటనే అధికారులు స్పందించి బ్రిడ్జిని పునరావృతం చేయాల్సిందిగా మేకలగట్టు గ్రామప్రజలు ప్రభుత్వాన్నికోరుతున్నారు.

## డీఈఓగా రాజేందర్ బాధ్యతల స్వీకరణ

**భూపాలపల్లి ఆగస్టు04, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖాధికారిగా ముద్దమల్ల రాజేందర్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సూపరెండెంట్ ఎం శ్రీధర్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి బానోతు జుమ్మునాయక్, ఉమ్మడి పరీక్షల కార్యదర్శి చంద్రశేఖర్, కో ఆర్డినేటర్లు లక్ష్మణ్, కిషన్‌రావు, కరుణాకర్, సీనియర్ అసిస్టెంట్‌లు శ్రీకాంత్, సురేష్, శ్రీకాంత్, ఉమ్మడి పరీక్షల సహాయ కార ్యదర్శి భద్రయ్య, కుసుమ క్రిష్ణమోహన్, మహేందర్, మల్లిఖార్జున్, సరిత పదవీ భాధ్యతలు చేపట్టిన రాజేందర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## జోరువానకు బతుకమ్మకుంటకు గండి

**బచ్చన్నపేట, ఆగస్టు4, ప్రభాతవార్త:** బచ్చన్నపేట మండలకేంద్రంలో నేషనల్ హైవేను ఆనుకుని ఉన్న బతుకమ్మకుంటలో రాత్రి కురిసిన వర్షానికి గండిపడింది. దీంతో బచ్చన్నపేట శ్మశాన వాటిక వెళ్ల రహదారి మొత్తం మత్తడిని తలపిస్తుంది. రాజన్నబావి వద్ద ఉన్న కల్వర్టు సైతం బతుకమ్మకుంట నీరు ఉధృతంగా చేరడంతో నేషనల్ హైవే 365బి రహదారి మార్గం గుండా కల్వర్టు ప్రమాదం అంచున ఉంది. బతుకమ్మకుంట అనుకుని ఉన్న కాలనీలోని ఇండ్లలోకి కుంట నీరు చేరుకుంది. దీంతో బతుకమ్మకుంటకు గండిపడిన స్థలాన్ని తహసీల్లార్ బైరెడ్డి రాజశేష్‌రెడ్డి, ఎంపీడీవో రఘురామకృష్ణ, స్థాని క సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి చేరుకుని గండిని పూడ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామా నికి చెందిన పంజాల రాజుకు చెందిన మూడెకరాల వరిపంట వర్షంనీటితో నిండిపోయింది.



## వజ్రోత్సవ ద్వి సప్తహానికి ఘనంగా ఏర్పాట్లు



**జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య**

**ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** దేశానికి స్వాతంత్ర్య సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరిలో స్ఫూర్తి నింపేందుకు స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సమావేశపు హాలులో వివిధ శాఖల జిలా _ అధికారులతో గురువారం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశ భక్తితో ఈ నెల 8 నుండి 22 వరకు స్వాతంత్ర్య ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమం షెడ్యూల్ ను ఆయన వివరించారు. ఆగస్టు 8 ప్రారంభ సమారోహం, 9న ఇంటింటి జాతీయ పతాకాల పంపిణీ ప్రారంభం, 10న వజ్రోత్సవ వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడం, ఫ్రీడం పార్కుల ఏర్పాటు, 11న ఫ్రీడం రన్ నిర్వహణ, 12 రాఖీ దినోత్సవం సందర్భంగా వివిధ మీడియా సంస్థల ద్వారా వజ్రోత్స వాల ప్రచారాలకు విజ్ఞప్తి. 13న విద్యార్థులు, యువకు లు, మహిళలు, వివిధ సామాజిక వర్గాలతో వజ్రోత్సవ ర్యాలీలు, 14 సాయంత్రం సాంస్కృతిక సారథి కళాకారుల చేత నియోజకవర్గ కేంద్రాల్లో ప్రతే ్యక సాంస్కృతిక, జానపద కార్యక్రమాలు, ప్రత్యేకంగా పటాకులతో వెలుగులు, 15న స్వాతంత్ర్య దిన వేడుకలు జెండావిష్కరణ, 16న ఏకకాలంలో ఎక్కడి వారక్కడ తెలంగాణ వ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన, సాయంత్రం కవి సమ్మేళనం, ముషాహిరాల నిర్వహణ, 17న రక్తదాన శిభిరాల నిర్వహణ, 18న ఫ్రీడం కప్ పేరుతో క్రీడల నిర్వహణ, 19 దవాఖానాలు, అనాధ శరణాలయా లు, వృద్ధాశ్రమాలు, జైళ్లలో పండ్లు, స్వీట్లు పంపిణీ, 20న దేశభక్తి జాతీయ స్ఫూర్తి చాటేలా ముగ్గుల పోటీ, 21న అసెంబ్లీ ప్రత్యేక సమావేశం దానితో పాటు ఇతర స్థానిక సంస్థల ప్రత్యేక సమావేశం, 22న ఎల్‌బి స్టేడియంలో వజ్రోత్సవ ముగింపు వేడుకలు నిర్వహించుటకు జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా _ అడిషనల్ కలెక్టర్ గణేష్, ఏఎస్పీ అశోక్ కుమార్, డీఆర్వో కూతాటి రమాదేవి, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, డిపిఓ వెంకయ్య, డిఆర్‌డి నాగ పద్మజ, డివైఎస్‌ఓ వెంకట రమణా చారి, డిప్యూటి సిఈఓ ఎం. రమాదేవి, ఏఈఈ ఆర్ అండ్ బి రాకేశ్, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్, డిపీఆర్వో రఫిక్ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

**జఫర్‌గడ్, ఆగస్టు4, ప్రభాతవార్త:**



గ్రామాల అభివృద్ధికోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీటవేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ ్య అన్నారు. గురువారం మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో గీతకార్మికులకు గిరిక తాళ్లను, మహిళా సంఘాలకు చెక్కులను సీసీరోడ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతుందని అన్నారు. సీఎం రైతు పక్షపాతిగా రైతు సంక్షేమంకోసం రైతుబంధు, రైతుబీమా, సంక్షేమ పథకాలు తీసుకొచ్చి సీఎం కేసీఆర్ రైతు పక్షాన నిలబడ్డారని అన్నారు. మహిళల కోసం బాల్యవివాహాలు జరగకూడదని, ఉద్దేశంతో ఆడపిల్ల కుటుంబానికి భారం కాకూడదని కళ్యాణలక్ష్మీ పథకాలను ఉంచారన్నారు. రాష్ట్రంలోనే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నడిపిస్తు దేశంలోనంబర్ వన్‌గా రాష్ట్రం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ ఇల ందుల బేబిశ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ గుజ్జారి రాజు, సర్పంచ్ గాదపాక సువర్ణ అయోధ్య, వైస్ ఎంపీపీ కోడారి కనకయ్య, నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జి పసునూరి మహేందర్‌రెడ్డి, మార్కట్ డైరెక్టర్ రాజ్‌కుమార్, వరుణ్; మండల అధ్యక్షులు పల్లెపాటి జయపాల్‌రెడ్డి, మహిళా మండలి అధ్యక్షురాలు గోలి కవిత తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణార్థులను ప్రోత్సహిస్తున్న ఆర్పీలు

**ఆన్‌లైన్ టెస్టులో బెస్ట్ టీచర్లకు ప్రోత్సాహకాలు**

**శిక్షణ నిర్వహణపై రాష్ట్ర పరిశీకుల అభినందన**

**ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ములుగు, వెంకటాపూర్ మండలాల తొలిమెట్టు శిక్షణా తరగతుల నిర్వహణ ములుగు



జిల్లా కేంద్రంలో సమర్థవంతంగా జరుగుతుంది. అందుకు నిదర్శనం రాష్ట్ర పరిశీలకులుగా వచ్చిన సరోజినీ దేవి, జిల్లా విద్యాశాఖాధికారితో కలిసి శిక్షణా తరగతులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని ఆధ్వర్యంలో కోర్సు డైరెక్టర్ సామల శ్రీనివాస్ శిక్షణా సందర్భంగా ఎలాంటి అవాంతరాలు జరుగకుండా చూసుకుంటున్నారు. శిక్షణా తరగుతుల నిర్వహణ సందర్భంగా సీనియర్ ఆర్పీ చల్లా షర్మిల నేతృత్వంలో ఆర్పీలు రాందేవ్, రాజయ్య, వెంకటేశ్వర్లు తరగతులను సక్రమంగా నిర్వహిస్తున్నారు. రెండు రోజుల శిక్షణ పై ఆన్‌లైన్ టెస్టు నిర్వహించి ఎక్కువ మార్కులు పొందిన ఉపాధ్యాయులకు ఎంఈఓ చేతుల మీదుగా తమ స్వంత ఖర్చులతో ప్రోత్సాహకాలు అందజేశారు. మొదటి స్థానం పొందిన కొండపర్తి సదయ్య, ఎర్రం రాజులకు, రెండ స్థానం పొందిన గాయత్రి, శ్రీనివాస్, గాయత్రిలకు ప్రోత్సాహకాలు అందించి అభినందించారు.